

# కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం



16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 11, డిసెంబర్ 2022 16 పేజీలు





# అంతా.. నటనే..!

2 లో..

ఆంధ్ర ఇసుక మాఫియాకు గేట్లు తెరిచిన తెలంగాణ యంత్రాంగం

మాఫియా ప్రలోబాల ముందు.. జిల్లా కలెక్టర్ ఆదేశాలు సైతం బేఖాతర్

టిఎస్‌టీఎంసీ చెక్‌పోస్టు నా ... అక్రమ వ్యాపారులకు రాజద్వారమా ..?

యదేశ్ఛగా ఆంధ్ర సరిహద్దు నుండి భద్రాచలం మీదుగా ఇసుక లారీలు రవాణా

ఏజెన్సీ చట్టాలను తృంగలో తొక్కిన ఆంధ్ర గుత్తేదారు

గుండాల ఇసుక ర్యాంపు ముట్టడికి ప్రజాసంఘాలు పిలుపు

ఆంధ్ర ఇసుక మాఫియా గుప్పిట్లో తెలంగాణ అధికారులు ..?

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సరిహద్దు గ్రామాల నుండి అనునిత్యం చట్ట వ్యతిరేకమైన గంజాయి, అక్రమ ఇసుక రవాణా వంటివి భద్రాచలం మీదుగా సరఫరా చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా ఎటపాక మండలం గుండాల ఇసుక ర్యాంపు నుండి పదుల సంఖ్యలో లారీలు భద్రాచలం మీదుగా తెలంగాణలో ప్రవేశించి ఓవర్‌లోడ్‌తో



## 'పోట్ల' రాకతో కాంగ్రెస్‌లో..

# పోట్లాట





2లో...

- క్యాడర్ ఉన్నా నాయకత్వ లోపం..
- ఎవరి దారి వారిదే అంటున్న కార్యకర్తలు
- పోటాపోటీగా కార్యక్రమాలు

కొత్తగూడెం, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా కొత్తగూడెంకు పేరు ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీకి కొత్తగూడెం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకత్వ లోపం నియోజకవర్గాన్ని వేదిస్తోన్న సమస్య. దీంతో కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు పగ అన్న చందంగా మారింది కార్యకర్తల పరిస్థితి. నాయకులు ప్రజా సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన పరిస్థితిలో ఎవరికి వారు తమ సొంత ఇమేజ్ కోసం పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీ పిలుపు మేరకు నిర్వహించే అధికారిక కార్యక్రమాలు సైతం జిల్లా కేంద్రంలో ముగ్గురు వేరు వేరుగా ఒకే రోజు నిర్వహిస్తుండటంతో ప్రజలు నవ్వుకుంటున్నారు.


## మరోసారి కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా పొదెం వీరయ్య

-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు



16లో...

- సీతారాములు నడయాడిన ప్రదేశం పర్ణశాల
- భక్తులకు కళ్ళకు కట్టే చారిత్రక ఆనవాళ్ళు ఎన్నో..
- గౌతమీనది తీరంలో పంచవటి క్షేత్రం
- ఈ 23 నుండి ప్రారంభమవుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు



16 లో..



# ఆద్యంతం.. ఆహ్లాదం .. పర్ణశాల క్షేత్ర దర్శనం

# అంతా నటనే ...!!

(మొదటి పేజీ తరువాయి..)

ప్రయాణిస్తున్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాల్సిన అదికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని గత నెల 26వ తారీఖున వార్త శీర్షికలో వచ్చిన కథనానికి అటు ఆంధ్ర అదికారులు, ఇటు తెలంగాణ అధికారులు స్పందించడంతో తాత్కాలికంగా ఇసుక ర్యాంపును మూసివేయడం జరిగింది. కానీ సదరు గుత్తేదారు గత రెండు రోజుల నుండి అటు ఆంధ్ర అదికారులను, ఇటు తెలంగాణ అధికారులను ప్రసన్నం చేసుకుని ప్రలోభాలకు గురిచేసి యద్ధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణను కొనసాగిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటామని ఒక్క లారీ కూడా ఆంధ్రకు సంబంధించినవి తెలంగాణలోకి ప్రవేశించనీయమని, అలా ప్రవేశించిన వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముందు చెప్పిన అధికారులు వాస్తవికథలో అంతా నటనగానే కనిపిస్తున్నది. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన సరిహద్దు ప్రాంత అదికారులు తమకేమి పట్టనట్లు, వారికి బాద్యత లేనట్లు ప్రవర్తించడం అనేక అనుమానాలకు తావిస్తుంది. నిబందనల ప్రకారం ఆంధ్ర నుండి వచ్చే ఇసుక వాహనాలకు ఎటువంటి అనుమతి లేదని తెలంగాణ ప్రభుత్వం తెలియజేసినా చట్టాలలో ఉన్న లోపాలను సాకుగా పెట్టుకుని తెలంగాణ మైనింగ్ అధికారులు యద్ధేచ్ఛగా మన రాష్ట్రంలో వాహనాల రవాణాకు అనుమతి కల్పిస్తున్నారు. దీని వలన తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారని, ఇట్టి అవినీతికి పాల్పడుతున్న అదికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

### -ఆంధ్ర ఇసుక మాఫియాకు గేట్లు తెరిచిన తెలంగాణ యంత్రాంగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ సరిహద్దు భాగమైన భద్రాచలం మీదుగా ప్రయాణించే ఇసుక వాహనాలకు అడ్డుకట్ట వేయడానికి జిల్లా కలెక్టర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో టీఎస్‌టీఎంసీ అధికారులతో చెక్‌పోస్టును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తనిఖీ కేంద్రంలో మైనింగ్ అధికారులతో పాటు పోలీసు అదికారులను, రోడ్డు రవాణా శాఖ అధికారులను బాధ్యులను చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సరిహద్దు ప్రాంతంలో ఉన్న తనిఖీ కేంద్రం మీదుగా యద్ధేశ్చగా గత రెండు రోజుల నుండి పదుల సంఖ్యలో పరిమితికి మించిన బరువుతో ఇసుక లారీలు ప్రయాణిస్తున్నా ఏ ఒక్క అధికారి ఇట్టి లారీల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు కనిపించడం లేదు. ఆంధ్ర ఇసుక మాఫియాకు తెలంగాణ బార్డర్ నందు యద్ధేశ్చగా గేట్లు తెరిచినట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆంధ్ర ఇసుక గుత్తేదారుడు భద్రాచలంలో ఏజెంట్‌లను ఏర్పాటు చేసుకుని, వారి ద్వారా తెలంగాణ అదికారులను ప్రలోబాలకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టిఎస్‌టీఎంసీ వారు ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం కనుసన్నల్లోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, ఈ తనిఖీ కేంద్రం అక్రమాలను అరికట్టడానికా .. లేక అక్రమ సంపాదన కొరకు ఏర్పాటు చేసిందా అని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.



### -ఏజెన్సీ చట్టాలను తృంగలో తొక్కిన ఆంధ్ర గుత్తేదారు

భద్రాద్రి సరిహద్దు ప్రాంతమైన గుండాల ఇసుక ర్యాంపును నిర్వహిస్తున్న గుత్తేదారు ఏజెన్సీ చట్టాలను తృంగలో తొక్కి అక్రమ ధనార్జనే ధ్యేయంగా పెట్టుకుని అడ్డువచ్చిన ఆంధ్ర అదికారులను ఇటు తెలంగాణ అధికారులను ప్రలోభాలతో లోబరుచుకుని యద్ధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తున్నాడని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రశ్నించిన వారిపై ఆంధ్ర అదికార పార్టీ అండదండలతో సామధానదండోపాయాలు ఉపయోగిస్తూ కోట్లాది రూపాయలను కొల్లగొడుతున్నాడని, తక్షణమే పెసా చట్టానికి వ్యతిరేకంగా నడుస్తున్న ఇసుక ర్యాంపుపై అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఇసుక ర్యాంపును ముట్టడించి ఆందోళన చేపడతామని గిరిజన సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను దిక్కరిస్తూ ఎన్విరాల్‌మెంట్ అనుమతులు లేకుండా యద్ధేచ్ఛగా గోదావరి గర్భంలో భారీ యంత్రాలతో ఇసుకను తోడి లారీలకు లోడ్ చేస్తున్నాడని, ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సిన అల్లూరి సీతారామరాజు జిల్లా, డివిజన్, మండల స్థాయి అదికారులు చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నాయని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అదికారులే దగ్గరుండి గుత్తేదారుడికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, అదికారుల పనితీరును, గుత్తేదారుడి అక్రమాలను వ్యతిరేకిస్తూ రేపు ప్రజాసంఘాలతో కలిసి ఇసుక ర్యాంపు ముట్టడికి వివిద రాజకీయ పార్టీలు పిలుపునిచ్చినట్లు సమాచారం.

### -కలెక్టర్, ఏఎస్పీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఇసుక మాఫియాకు అడ్డుకట్టవేయాలి

ఆంధ్ర ఇసుక గుత్తేదారుడి గుప్పిట్లో తెలంగాణ అధికారులు దాసోహం అయినట్లుగా ఆరోపణలు వస్తున్న తరుణంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, స్థానిక ఏఎస్పీలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఇట్టి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఈ రవాణాకు సహకరిస్తున్న అధికారులపై పూర్తి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

---

# ‘పోట్ల’ రాకతో కాంగ్రెస్‌లో ‘పోట్లాట’

ఇలా మూడు ముక్కలాటలా మారిన కాంగ్రెస్ నాయకులు తమకు ఎలా న్యాయం చేస్తారంటూ బహిరంగా పెదవి విరుస్తున్నారు. సదరు నాయకులు బరిలోకి దిగితే డిపాజిట్ కూడా రాని వాళ్లకు అందలం ఎక్కించడంతో పార్టీ ప్రతిష్ట మరింత నిర్వీర్యమవుతోందని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధినాయకత్వం సరైన వ్యక్తులను ఎంపిక చేయడంలో విఫలమైందని ప్రస్తుత పరిస్థితులు బహిర్గతం చేస్తున్నాయి. పార్టీలో ఎప్పటి నుంచో ఉన్న సీనియర్ నాయకులకు సముచిత స్థానం ఇవ్వకుండా అసలు తన వెంట ఎలాంటి క్యాడర్ లేని వారికి అందలం ఎక్కిస్తుండటంతో పార్టీలో ఉన్న చోటా మోటా నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరిని నిలబెట్టినా అత్యధిక మెజార్టీతో గెలిపించే కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు రానురాను పార్టీ నాయకత్వ లోపం వల్ల ఓటుబ్యాంకును కూడా కోల్పోయింది. వెరసి ఎవరికి వారు అన్నట్లుగా క్యాడర్‌ను నాలుగు ముక్కలుగా చీల్చి ఎవరికి వారు తమదైన రీతిలో కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. అందరూ కలిసి మెలిసి క్యాడర్‌ను, ఓటు బ్యాంకును కాపాడుకోవాల్సింది పోయి నువ్వా నేనా అన్నట్లుగా వ్యవహరించడంతో ప్రజలు కూడా పార్టీ నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### - క్యాడర్ ఉన్నా నాయకత్వ లోపం..

కాంగ్రెస్ పార్టీ అంటే తెలియని వారు ఉండరు అనేంతలా పార్టీ పాతుకుపోయింది. అంత సీనియర్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గంలో తన ఓటు బ్యాంకును క్రమంగా పెంచుకుంది. ఏ పార్టీకి లేని ఓటు బ్యాంకును పెంచుకొని బలమైన పార్టీగా ఎదిగింది. అయితే ఆ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు పార్టీ తరపున పోటీ చేసి వేరే పార్టీలోకి జంప్ అవడం, ఇతర పార్టీల్లోకి దూకడంతో పార్టీ ప్రతిష్ట మరింత దిగజారిపోయింది. పార్టీ టిక్కెట్‌తో పోటీ చేసిన వారు పార్టీని కాదని మరో పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో అప్పటి వరకు తమను నడిపిన నాయకుడు వేరే పార్టీలోకి జంప్ అయినట్లు తెలుసుకున్న క్యాడర్ కూడా అతని వెంటే పార్టీ పిరాయింపులు చేశారు. దీని వల్ల పార్టీలో చీలికలు మొదలయ్యాయనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీయే మాకు కన్నతల్లి అని పలికిన నాయకులు సైతం పార్టీలు ఫిరాయించడంతో అసలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న చోటామోటా నాయకులకు సరైన దిశానిర్దేశం చేసి పార్టీ కార్యక్రమాలు చేసే వారు లేకపోవడంతో క్యాడర్ మొత్తం చెల్లాచెదురైంది. దీంతో ఎవరికి వారు తాము గొప్ప అంటే తాము గొప్ప అని బడా నాయకులను కలవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు అయింది పరిస్థితి. సరైన నాయకుడు లేడు. ఉన్న వారు కూడా పార్టీ మారిపోయారు. ఇక వారి వెంట ఉండే కార్యకర్తలు సైతం తలోదారి పట్టుకున్నారు. దీనివల్ల కాంగ్రెస్ పార్టీ ఓటుబ్యాంకును కూడా కోల్పోయింది. సరైన నాయకత్వం లేకపోవడం వల్లనే పార్టీ ముక్కలైందని పలువురు చెప్పుకుంటున్నారు. అయితే తాజాగా పార్టీలోకి ‘పోట్లా’టలు మొదలవుతున్నాయని చెప్పక తప్పడం లేదు. మొత్తం నలుగురు నాయకులు తమ అనుచరులతో పార్టీ కార్యక్రమాలు చేస్తూ నాలుగు స్తంభాలాటగా పార్టీని చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ ఇలా ముక్కలవుతుంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏం చేస్తుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### - పార్టీ బలోపేతానికి ‘ఎడవల్లి’ ప్రత్యేక కృషి...

తనకు పదవి ఉన్నా లేకపోయినా... పార్టీని నమ్ముకొని ఉన్న వారికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, పార్టీ ఫండ్‌తో సంబంధం లేకుండా తన సొంత ఖర్చులతోనే కార్యక్రమాలు నిర్వహిస్తూ, అసలు ఎవరితో ఎలాంటి వైరం లేకుండా అందరికీ సుపరిచితులుగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్నారు. తనకు పార్టీ టిక్కెట్ ఇవ్వకోయినా... తన వాళ్లే తనకు టిక్కెట్ రాకుండా చేసినా... అసలు తనను అన్ని విధాలుగా అవమానపర్చినా అన్నింటిని భరిస్తూ ‘పడ్డోడ్డు ఎప్పుడు చెడ్డోడ్డు’ కాదన్నట్లుగా... ‘ అన్ని ఉన్న ఆకు అణిగి మణిగి ఉంటుంది... ఏమీ లేని ఆకు ఎగిరెగిరి పడుతుంది’ అన్నట్లుగా ఎడవల్లి తాను అన్ని విషయాల్లో అణిగి మణిగి ఉంటూ క్యాడర్‌ను కాపాడుకుంటా మళ్లీ కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు, పార్టీ ఓటు బ్యాంకును మరలాపెంచేందుకు తనశక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న సాధారణ కార్యకర్తను సైతం ఆయన పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు. మీకు వెన్నంటే ఉంటానని, మీకు ఎలాంటి సహాయం కావాలన్నా నేను తోడుగా ఉంటానని వారికి భరోసా కల్పిస్తున్నారు. పార్టీ అధిష్టానం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినా వెంటనే కాదనకుండా... అసలు ఖర్చుకు వెనకాడకుండా ఎడవల్లి ముందువరుసలో ఉండి మరీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. ఇదంతా గమనిస్తున్న ప్రజలు, కార్యకర్తలు కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి దొరికిన వరం ఎడవల్లి కృష్ణ అంటూ కొనియాడుతున్నారు. ఎడవల్లి పనితీరును చూసిన హైకమాండ్ మొన్న జరిగిన మునుగోడు ఎన్నికల్లో ప్రచారానికి ఒక ఏరియాకు ఎడవల్లిని ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడి నుంచి ఎడవల్లి ఎన్నికల ప్రచారం పాల్గొని పది రోజుల పాటు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కోసం ఇంతలా పరితపిస్తున్న ఎడవల్లి కృష్ణకు మేమంతా అండగా ఉంటామంటూ కార్యకర్తలు, ప్రజలు భరోసా ఇస్తున్నారు.

ఇప్పటికే నియోజకవర్గంలో 45 వేల సభ్యత్వాలను ఒంటిచేత్తో నమోదు చేయించి రూ.10 లక్షల సభ్యత్వ రుసుము అధిష్టానానికి తానే చెల్లించిన టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ స్థానిక నేతగా ప్రజాదరణలో ముందువరుసలో ఉన్నారు. పైగా గత మూడు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో తృటిలో ఓటమి పాలయ్యారనే సానుభూతి కూడా ఉంది. సొంత ఖర్చులతో ఇప్పటి వరకు ప్రచార కార(య)క్రమాలు నిర్వహించి కోట్లాది రూపాయలు నష్టపోయారని, ఎక్కడా ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన దాఖలాలు లేకపోవడం, మచ్చలేని నేతగా ఆయనకు ప్రజల్లో మంచి పేరు ఉంది. ఈసారి టిక్కెట్ కేటాయిస్తే ఖచ్చితంగా గెలుస్తారనే నమ్మకం ఉన్న నేతగా పిలువబడుతున్నారు. అయితే ఆయనకు పోటీగా సీఎల్‌సీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ రేణుకా చౌదరి ఆశీస్సులు ఉన్నాయంటూ అక్కడ ప్రచారం చేసుకుంటున్నారు.

### - కాంగ్రెస్‌లో ‘పోట్లా’ట...

తాజాగా మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న చుంచుపల్లి మండలంలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకొని అక్కడక్కడ చేరికలు పేరుతో హడావుడి సృష్టిస్తున్నారు. అధిష్టానం ఎవరికి టిక్కెట్ కేటాయించినా మనస్ఫూర్తిగా సహకరిస్తానని, అవసరమైతే నిధులు కూడా సమకూరుస్తానని చెప్తున్నప్పటికీ వచ్చే ఎన్నికల్లో ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆయన గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. అప్పటి వరకు ఎడవల్లి నాయకత్వంలో పనిచేసిన పార్టీ కీలక నేతలు ఒక్కసారిగా సొంత వర్గాన్ని ఏర్పాటు చేసుకొని తాము కూడా టిక్కెట్ ఆశిస్తూ అదృష్టాన్ని పరిక్షించుకునేందుకు సిద్దమయ్యారు. దీంతో ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గ్రుపులుగా విడిపోయి నాలుగు స్తంభాలాటను తలపిస్తుంది.

### - కాంగ్రెస్‌లో నాలుగు స్తంభాలాట...

రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా తామే గెలుపొందుతామని, టీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించే సత్తా తమకే ఉందని ప్రగల్భాలు పడుతుకున్న కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు స్తంభాలాట మొదలైంది. అధిష్టానం ఆదేశాలు అంటూనే వేర్వేరుగా నిరసనలు, జిల్లా కేంద్రంలో ఎడవల్లి, పోట్ల, నాగ, దేవీ ప్రసన్నలు ఇలా వర్గాలుగా చీలిపోయి మరీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదంతా చూసిన వారంతా అసలు ఈ పార్టీకి ఎవరు నాయకులు, ఎంత మంది నాయకులు ఉంటారు, ఎందుకిలా చేస్తున్నారంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.

రాష్టంలో అధికార టీఆర్ఎస్‌కి తామే ప్రత్యామ్నాయంగా ఉన్నామని వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ వ్యతిరేక ఓటుబ్యాంకు తమకే అనుకూలంగా మారుతుందని చెబుతున్న కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో వర్గ విభేదాలతో సతమతమవుతూ ప్రజల్లో పలుచనగా మారుతుందనే సంకేతాలు ఇస్తుంది. బలమైన క్యాడర్ ఉన్న జిల్లాలో మరింత పటిష్టపడాల్సిన తరుణంలో అంతర్గత కుమ్ములాటతో రోడ్డున పడాల్సిన తరుణం ఎదరైంది. అచ్చివచ్చిన జిల్లాలో సైతం స్వయం కృతాపరాదంతో ఓటమి పాలయ్యే ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటుంది. ఇప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎదురులేని పార్టీగా ఉన్న కాంగ్రెస్ ఇప్పటికే కొందరు అగ్రనేతలు పార్టీని వీడటంతో బలహీనపడింది. గత ఎన్నికల్లో మొత్తం 10 స్థానాలకు గాను మిత్రపక్షాలతో కలిపి 9 స్థానాలు కైవసం చేసుకొని సత్తా చాటింది. అయితే టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం అంటూ మెజార్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి ద్వితీయ శ్రేణి నేతలతో నెట్టుకొస్తున్న కాంగ్రెస్ ఇపనఉపడు ఉన్న నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, వచ్చే ఎన్నికల్లో తామే ఆయా స్థానాల్లో పోటీ చేయాలనే పట్టుదలతో ఎవరికి వారు వర్గాలుగా విడిపోయి పనిచేస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఓ వైపు ఎడవల్లి కృష్ణ, పోట్ల నాగేశ్వరరావు, బలమైన నాయకులుగా చెలామణి అవుతుండగా వీరికి తోడుగా నాగా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న సొంత కుంపటి ఏర్పాటు చేసుకున్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చే పిలుపును, ఆదేశాలను పాటిస్తున్నాం అంటూ ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన నిరసన కార్యక్రమాలు చేపడుతునర్నారు., కాంగ్రెస్‌కి కంచుకోటగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ ఇంకా పూర్తిగా బలపడక ముందే ఇలా వర్గాలుగా విడిపోయి ప్రత్యర్థి పార్టీలకు అవకాశం కల్పిస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు.




## మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన

భద్రాచలం, ప్రభాతవార్త :



ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక టిటిడబ్ల్యూఆర్‌డీసీ(ఎం) మణుగూరు డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ టీం ఆధ్వర్యంలో మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవ హక్కులు రూపొందించకముందు ప్రజలు అనుభవించిన జాతి, మత, కుల, వివక్షతలను వివరించారు. అదేవిధంగా ప్రపంచ మానవాళి ముందుకు వెళ్ళడానికి అనుసరించాల్సిన కార్యక్రమాలను విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీ.స్వప్నకుమారి, విష్ణుమూర్తి, సత్యనారాయణ, అపర్ణ, బి.సుజాత, ఎం.బాలాజీ, పీ.రమాదేవీ, బి.రాజేష్, ఏ.ప్రేమ్‌సాగర్, బి.శ్రీనివాస్, ఏ.జగపతి, శృతి తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ ఉత్తీర్ణత అయ్యిన అభ్యర్థులకు అప్రెంటీషిష్ మేళా

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఐటిఐ ఉత్తీర్ణత అయ్యిన అభ్యర్థులకు ఈ నెల 12వ తేదీన అనగా సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ భద్రాచలం (కృష్ణసాగర్) నందు వివిధ పరిశ్రమలలో అప్రెంటీషిప్ ట్రైనింగ్ చేయుట కొరకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీషిప్ మేళా (పీఎంఎన్ఏఎం) నిర్వహించబడునని ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున అభ్యర్థులందరూ ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అప్రెంటీషిన్ఇన్ఇండియా.జీవోవి.ఇన్ నందు వారి పేరు నమోదు చేసుకుని అట్టి నకలు కాపీని, ఒక బయోడాటా ఫాంను మరియు తమ సంబంధిత విద్యార్హత ధృవీకరణ పత్రాలు కూడా జతచేసి హాజరుకావాలని అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ఐ.టి.ఐ ఉత్తీర్ణత అయిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## 240 కిలోమీటర్ల పాదయాత్ర చేసి రామయ్యను దర్శించుకున్న రామభక్తులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం పంజావేమవరం గ్రామానికి చెందిన 60 మంది భక్తులు గత ఎనిమిది రోజులుగా 240 కిలోమీటర్లు పాదయాత్ర చేసి శనివారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి లక్ష్మణసమేత శ్రీసీతారామచంద్రస్వామి వారిని కన్నులారా వీక్షించి దర్శనం చేసుకున్నారు. వారి మనస్సులోని కోరికలను కోరుకున్నారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకస్వాములు తీర్థప్రసాద వితరణ గావించారు. వీరి రాకతో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాంగణం, చుట్టుపక్కల పురవీధులు జైశ్రీరామ్ .. జై జై శ్రీరామ్ నామజపంతో మారుమ్రోగింది.

# అవినీతికి తావు లేకుండా పాలన అందించిన సర్పంచ్ భద్రయ్య

-భద్రయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

-మాజీ ఎంపీ డా.మిడియం బాబురావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఉమ్మడి మారాయిగూడెం గ్రామపంచాయతీకి రెండు సార్లు సర్పంచ్‌గా పనిచేసి అవినీతికి తావులేకుండా ప్రజలకు గొప్ప సేవ చేసిన సర్పంచ్ సోయం భద్రయ్య అని ఆయన స్ఫూర్తితో కార్యకర్తలు ఉద్యమించాలని సీపీయం పార్టీ రాష్ట్ర నాయకుడు మరియు మాజీ ఎంపీ డా.మిడియం బాబురావు అన్నారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ సోయం భద్రయ్య సంస్మరణ సభ ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు మాజీ ఎంపీ మిడియం బాబురావు పాల్గొని మాట్లాడుతూ .. ఉమ్మడి మారాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా భద్రయ్య పనిచేసిన సమయంలో 12 గ్రామాల ప్రజలకు మంచి పరిపాలన అందించి ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు భద్రయ్య అని కొనియాడారు. గ్రామపంచాయతీ పరిధిలోని త్రాగునీరు, సాగునీరు, కరెంట్లు, రోడ్లు తదితర మౌళిక సదుపాయాలను ప్రజలకు అందించారని, నాటి సీపీయం పార్టీ నాయకులైన బండారు చందర్రావు, యలమంచి సీతారామయ్యలతో పనిచేసి వారి సూచనల మేరకు ప్రజలకు సేవచేశాడని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, డీసీసీబీ మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్, గోండ్వానా రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు సోందె వీరయ్య, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, స్థానిక సర్పంచ్ టి.తిరుపతిరావు, రేసు వీరస్వామి, సోయం నాగమణి, సోయం జోగారావు, శేషారావు, సుబ్బారావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో శాంతినగర్ కాలనీ నందు ఉన్న బ్రెష్ దివ్యాంగుల రెసిడెన్షియల్ స్కూల్‌ని సందర్శించి అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హక్కులు లేని మనిషి బానిసతో సమానం అని, మానవుడు స్వాతంత్రంగా జీవించే హక్కు ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్షకు గురి కాకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్యసమితి యూనిటెడ్ నేషన్స్ లక్ష్యంగా పెట్టుకుందని, ఇందుకోసం 1948 డిసెంబర్ 10న పారిస్ వేదికగా ఐరాస ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలన్నీ ఒప్పందంపై సంతకం చేశాయి. అప్పటినుండి డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని



జరుపుకుంటున్నారు అని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకునే హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కృష్ణ, శ్రీనివాస్‌రావు, వాల్మీకి, మహిళా సెక్రెటరీ పూస రవికుమారి, చింతారాములు, సాంపూరి జయమ్మ, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, గడ్డం ఎంకన్న, స్కూల్ మేనేజర్ పగిడయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

-హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో సరోజినీ వృద్ధుల ఆశ్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకునే హక్కు ప్రతి పౌరుడు బాధ్యత అని ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ నేషనల్ చైర్మన్ అల్లాడి వెంకటేశ్వర్లురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ మెంబర్ ఏ.జస్వంత్, హ్యూమన్ రైట్స్ మెంబర్ సుధాకర్, వై.సత్యనారాయణ, జి.వెంకటేశ్వర్లు, కే.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలంను మేజర్ గ్రామపంచాయతీ చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలంలోని ఐటిడిఏ ఎదుట సీనియర్ లాయర్ పర్షిక సోమరాజు అధ్యక్షతన శనివారం గోండ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్‌పీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ.. షెడ్యూల్ ప్రాంతాలలో భద్రాచలం ఏజెన్సీ ఆదివాసీలకు గుండెకాయ లాంటిదని అన్నారు. అలాంటి భద్రాచలాన్ని అన్ని రాజకీయ పార్టీలు వలసవాదులు కుట్రుల కుతంత్రాలతో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు జరకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోకుండా జ్యాపం చేస్తుందని అన్నారు. భద్రాచలాన్ని మూడు



గ్రామపంచాయతీలుగా విభజించడంలో భాగంగా గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా మోసపూరితమైన కుట్ర దాగి ఉందని జిల్లాలో అశ్వారావుపేట మేజర్ గ్రామపంచాయతీగా ఎలా కొనసాగుతుందో అలానే భద్రాచలం కూడా మేజర్ గ్రామపంచాయతీగా కొనసాగాలని ఎన్నికలు నిర్వహించి పాలకవర్గంతో అభివృద్ధి కార్యక్రమాలు తెలిపారు. యొక్క కార్యక్రమంలో వంక వరాల బాబు, గడ్డం వెంకన్నబాబు, ముక్తి జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులతో ముచ్చటించిన భట్టి విక్రమార్క



**మధిర, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
మధిర శాసనసభ్యులు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమారనక వీధి వ్యాపారుల స్థితిగతులపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. శనివారం మధిరలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న పట్టణంలో ప్రధాన రహదారి పై తెలంగాణ తల్లి విగ్రహం ప్రాంతంలో ఉన్న బండ్ల వ్యాపారుల వద్దకు వెళ్ళిన ఆయన వారి వ్యాపార జీవన పరిస్థితులపై వారి వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. చెప్పులు కుడుతున్న పగిడిపల్లి రవి అనే చర్మకారుడి వద్దకు స్వయంగా వెళ్ళి వ్యాపార కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి మధిర పట్టణంలో ఇటీవల చిరు వ్యాపారులు బడ్డీకొట్లను ఇటీవల తొలగించిన నేపథ్యంలో పలు వ్యాపారులు జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడిన నేపథ్యంలో వారికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్‌ను మున్సిపల్ అదికార యంత్రాంగాన్ని కోరిన సంగతి తెలిసిందే.

# ముగిసిన నియోజకవర్గస్థాయి బాలబాలికల కబడ్డీ ఎంపికలు

**మధిర,డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
స్థానిక మధిర టీవీఎం పాఠశాలలో కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం బాల బాలికల అండర్ 16 ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు ముఖ్య అతిథులుగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో పాటు సీఐ మురళి, ఎంఈవో ప్రభాకర్‌లు ఎంపికలను ప్రారంభించారు. ఈ ఎంపికలకు బాలురు 130, బాలికలు 50మంది హాజరైనారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలను ఎంపిక చేశారు. బాలుర నుండి బి గోపి, వి పవన్, బి అజయ్, సీహెచ్ ఉపేంద్ర, ఎస్‌కె జాన్‌పాష, పి గోపి, ఎస్‌కె అబ్దుల్ మాలిక్, యు వెంకట కృష్ణ, ఎం శివనాగరాజు, వి సాయికృష్ణ, జి శ్రీను, ఎం బాలు తదితరులు పాల్గొన్నారు. బాలికలు నుండి కె వైష్ణవి, వై బిందు, వి అమృత, బి కావ్య, సీహెచ్ నందిని,



ఎల్ నవ్య నందిని, పి విజయమేరీ, సీహెచ్ పావని, హిందూ ఎన్ రేణ/క, ఆర్ రమ్య, కె హాసినీ ఉత్తమ ప్రతిభ కనపరిచి ఎంపికైనారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 13న జరగనున్న జిల్లా స్థాయి ఎంపికలలో పాల్గొనడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారు మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపికల్లో అసోసియేషన్ నుండి కె లాలయ్య, పీఈటీ అండ్ పీడీలు ఎల్లారెడ్డి, విజయ్ భాస్కర్, ప్రవీణ్, జమలయ్య, చిన్ని, శ్రీను, సాంబశివరెడ్డి, సైదులు, సత్యనారాయణ, కోటయ్యలు పాల్గొని ఈ ఎంపికలను విజయవంతం చేశారు.

# రామవరంలో న్యాయ చైతన్య సదస్సు



**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**
రామవరంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడ్ రెసిడెన్షియల్ కాలేజీలో న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. మనిషి స్వతంత్రంగా జీవించి తన మనుగడక కాపాడుకోవడానికి హక్కులు సహకరిస్తాయని కొత్తగూడెం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి అన్నారు,. శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రమేష్‌కుమార్ మక్కడ్, జాయింట్ సెక్రటరీ మునిగడప వెంకటేశ్వర్లు, రాజమల్లు, పుల్లయ్య, సాధిక్ పాషా, సవ్రంతి, ప్రియాంక, భూక్యా శ్రీనివాస్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గొర్రుముచ్చు జయరాజు అధ్యక్షతన ఎంపీ కాలనీలో కిసాన్ మోర్చా మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రుముచ్చు జయరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ప్రతి మండల కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఎరువుల దుకాణాల ముందు ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, సకాలంలో రైతులకు ఎరువులు పంపిణీ చేసే విధముగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీహరి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు పేరం ఉపేందర్, మండల కార్యదర్శి అప్పారావు, శ్రీను, గోపి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూర్ణచంద్రరావు



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మొరంపల్లి గ్రామానికి చెందిన అనుములగుర్తి ఏసోబు అనే వ్యక్తి తాపీ పని చేసి జీవనం సాగిస్తున్నాడు. ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో మోకాలు భాగంలో కాలు విరిగిపోయి నడుము భాగంలో గాయం కాగా ఆరోగ్యశ్రీలో ఆపరేషన్ అనంతరం మంచానికి పరిమితం అయ్యాడు.దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ సమాచారం అందుకున్న భద్రాచలం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎం.పూర్ణచంద్రరావు శనివారం ఏసోయు కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు, నగదును అందజేసి మానవత్వం చాటుకున్నారు. భద్రాచలం లైన్స్ క్లబ్ సభ్యులు మంచి మనసుతో స్పందించి కుటుంబానికి అండగా నిలబడడంతో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసచారి పాల్గొన్నారు.






# అలంరించిన నమస్తే సెట్ జీ చిత్ర యూనిట్



**మధిర, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
"నమసేనత సేట్ జీ" చిత్ర యూనిట్ శనివారం మధిరలో పర్యటించింది. హీరో తల్లాడ సాయికృష్ణ, హీరోయిన్ అమ్మినేని స్వప్న చౌదరి, నటీనటులు చిత్రం ప్రమోషన్‌లో భాగంగా సినిమా ప్రదర్శించబడుతున్న శ్రీలక్ష్మి థియేటర్‌కు మోటార్ సైకిల్ ర్యాలీతో వెళ్ళి ప్రేక్షకులతో చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాగా మధిరకు చేరుకున్న ఈ యూనిట్ బృందానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, కొంచెం కృష్ణారావు ఇంటికి చేరుకున్న వీరికి మధిర ఆర్యవైశ్య సంఘం ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో తల్లాడ సాయికిరణ్ మాట్లాడుతూ... కరోనా కష్టకాలంతో ఒక వైశ్యుడిగా ఈ సమావేశానికి చేసిన సేవ ఇతివృత్తంగా తీసుకొని నిర్మించిన ఈ సినిమాను ప్రేక్షకులందరూ ఆదరించి, ఆశీర్వదించవలసిందిగా కోరారు. మొట్టమొదటిసారిగా హీరోయిన్ పాత్ర ద్వారా సినిమా రంగానికి పరిచయమైన స్వప్నచౌదరి మాట్లాడుతూ.... ప్రేక్షకులందరికి ఈ సినిమాను వీక్షించి ఆశీర్వదించవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, మధిర పట్టణ అధ్యక్షులు వనమా కిరణ్‌కుమార్, మధిర మండల అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు, వాసవి ఆర్యవైవ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణలతో పాటు సంఘానికి చెందిన బాద్యులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీమద్యానికి బానిసై యువకుడు మృతి

**కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



కల్తీ మద్యానికి బానిసై మరో యువకుడు బలైన సంఘటన మున్సిపాలిటీ పరిధిలోని బర్లిపిట్ ఏరియాలో జరిగింది. బర్లిపిట్ ఏరియాకు చెందిన తొత్తుమూడి ఉదయ్‌భాస్కర్ (27) మద్యానికి బానిసయ్యాడు. పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న వైన్‌షాపుల్లో కల్తీ మద్యం విక్రయిస్తున్నారు. ఇది తెలియని సదరు యువకుడు మద్యం మత్తులో తన జీవితాన్నే నాశనం చేసుకున్నాడు. కల్తీ మద్యం వల్లనే యువకుడు చనిపోయాడంటూ కుటుంబ సభ్యులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. కల్తీ మద్యం ఏరులై పారుతున్నా ఎవరు అడ్డుకట్ట వేయడం లేదంటూ వారు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకపోతే ధర్నా చేస్తామని కోటా శివశంకర్‌తెలిపారు.

## పీసీసీ జనరల్ సెక్రటరీగా ఎడవల్లి కృష్ణ

**కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గం ఏఐసీసీ అధ్యక్షతన జరిగిన నూతన కార్యవర్గ సమావేశంలో ఎడవల్లి పీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో తనకు జనరల్ సెక్రటరీ బాధ్యతలు ఇచ్చిన మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి, ఏఐసీసీ అధ్యక్షురాలు మల్లికార్జున్‌ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి, సీఎల్‌సీ నేత భట్టి విక్రమార్కకు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి సక్రమంగా నిర్వర్తిస్తానని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తానని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చే వరకు అహర్నిశలు కృషి చేఆస్తనని అన్నారు.




# గిరిజనుల అభివృద్ధే జేవీఆర్ ట్రస్టు లక్ష్యం : ఎమ్మెల్యే మెచ్చా

**ములకలపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా జేవీఆర్ ట్రస్టు పనిచేస్తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని కమలాపురం, జగన్నాధపురం, పాత గంగారం గ్రామపంచాయతీల్లోని గ్రామాల్లో జలగం వెంగళరావు ట్రస్టు ఆధ్వర్యంలో కరెంటు మోటార్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం జలగం ప్రసాదరావుతో కలిసి వీటిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా గిరిజనులు త్రీఫేజు కరెంటు లేక వర్షంపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు ఇబ్బందులు పడుతూ పంటలు పండించే రైతులకు జేవీఆర్ ట్రస్టు ద్వారా సగం సబ్సిడీతో రైతులకు కరెంటు, మోటార్లు, స్టార్టర్లు, అందించడంతో రైతులు అభివృద్ధి చెందుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలో ఇళ్లస్థలం ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షలు నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే పాత గంగారంలోని వాగొడ్డుగుంపు నుంచి వరిపొలాలకు రోడ్డును మంజూరు చేస్తానని, పాతగంగారంలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్లను త్వరలోనే ప్రారంభిస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మాజీ మంత్రి, ట్రస్టు బాధ్యులు జలగం ప్రసాదరావు మాట్లాడుతూ కమలాపురం, పాతగంగారం, కొత్త గంగారం, పాలవాగు, ముత్యాలంపాడు, చంద్రుకుంట, తోగ్గూడెం గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు టస్టు ద్వారా కరెంటు మోటారు సర్వీసులు మొత్తం 127 మంది గిరిజన లబ్దిదారులకు పంపిణీ చేశారు. తొలుత జగన్నాధపురం నుంచి కొత్త గంగారం వరకు గ్రామస్థులు, రైతులు బైకులపై ర్యాలీ నిర్వహించి నృత్యాలు చేస్తూ పూలతో స్వాగతం పలికారు. అనంతరం పాత గంగారం పంచాయతీలోని గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రసాదరావుతో కలిసి మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి, జడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ట్రాన్స్‌కో డీఈలు శేషాద్రి, విజయ్, ఏడీ లక్ష్మణ్, ఏఈ లక్ష్మినర్సింహారావు, సర్పంచ్ వడే లక్ష్మి, ఎంపీటీసీ మడకం విజయ, ఏవో కరుణామయి, ఇరిగేషన్ ఏఈ గఫూర్, ఆర్ఐ తారాచందు, కోఆప్షన్ సభ్యులు జబ్బార్, సర్పంచ్‌లు కారం సుధీర్, కొర్సా గణపతి, గడ్డం భవానీ, పెంటయ్య, ఎంపీటీసీలు సున్నం సునీత, తాటి తులసి, మెహరామణి, నాయకులు తాండ్ర రాంబాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, తాటి ప్రవీణ్, రైతులు ఇర్పా ప్రసాద్, రవీందర్, శేషగిరి, రమేష్, నాగరాజు, రవి, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## 29న ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభ విజయవంతం చేయండి : అన్నవరపు

**ములకలపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



29న ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభ, ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పసుపుగూడెం, పకీర్‌తండాల్లో జరిగిన గ్రామస్థాయి జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం కనీసవేతన చట్టాన్ని పకడ్బంధీగా అమలుచేయాలని, కార్మికులకు రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలని, పోడు భూముల సర్వే పూర్తయినా పట్టాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, వెంటనే పోడు పట్టాలు ఇవ్వాలని, రైతులకు రైతుబంధు, రైతుబీమా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ముదిగొండ రాంబాబు, మాలోతు రావూజా, పులి వెంకటేశ్వర్లు, జగ్గు, సామిని సీతారాములు, రంగా శ్రీదేవి, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అనుబోస్‌తో సెంటమ్ లెర్నింగ్ ఫౌండేసన్ ఒప్పందం

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



స్థానిక పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలతో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సెంటమ్ ఫౌండేషన్ శనివారం ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఈ నెల 12వ తేదీన సోమవారం నుంచి ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ మహిళ విద్యార్థులకు ఎంతో విలువైనటువంటి ఫుల్ స్టాక్ జీవా, ఆధునిక పరిజ్ఞానాలపై వారికి ఉచిత 15 రోజుల శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ ఐటీ హెడ్ ఇమ్మానియేల్, సుదర్శన్‌రెడ్డి, కళాశాల సెక్రటరీ భరత్‌కృష్ణ, కరస్పాండెంట్ అవని, ప్రిన్సిపాల్ ఎన్‌వీ సుబ్బారావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఇమ్మడి క్రాంతి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చంద్రుగొండ, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



మండలంలోని గుంపెన సొసైటీ పరిధిలో మద్దుకూరు గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ నల్లమోతు వెంకట నారాయణ ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో సున్నం వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోడు భూముల పట్టాలు వెంటనే పంపిణీ చేయాలి

**సుజాతనగర్, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**




పోడుభూముల పట్టాలను ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోత్ ధర్మా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని చింతలపూడి సత్యం భవనంలో శనివారం జరిగిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అటవీ హక్కులు హరించే 2022 బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ఆలోచనలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ వీరు,జీజా బాయి, కిషన్, కున్సోత్ ధర్మా, శంకర్, వీర్ల రమేష్, భాస్కర్ తితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## మానవహక్కుల దినోత్సవం సందర్భంగా వైద్య శిబిరం

**చుంచుపల్లి, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**

మానవహక్కుల దినోత్సవం సందర్భంగా వరల్డ్ 1 యునైటెడ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పెనుబల్లి గ్రామంలో కోరా ఆస్పత్రి పాల్వంచ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కోరా శ్రీయాదవ్, డాక్టర్ లాస్య హాజరయ్యారు. సుమారుగా 500 మందికి ఉచితంగా మందులు అందించారు. రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కారం జాన్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, శివకుమార్, రవీంద్రాచారీ, వీరభద్రం, సతీస్, అశోక్, విజయ్ కుమార్, మురళి పాల్గొన్నారు.




## అయ్యప్పస్వామి ఆలయంలో నీటిట్యాంక్ నిర్మాణ పనులకు భూమిపూజ

**పాల్వంచ, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**

పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న నీటి ట్యాంకు నిర్మాణ పనులకు శనివారం దేవాలయం కమిటీ సభ్యులు భూమిపూజ చేశారు. దేవాలయం పూజారి బృందావనం నర్సింహామూర్తి ఆధ్వర్యంలో పూజలు చేశారు. కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు,కాల్వ భాస్కర్‌రావు, మేడిది సంతోష్‌గౌడ్, బండి లక్ష్మణ్, బందెల శ్రీనివాస్, మిర్యాల కమలాకర్, కనగాల రాంబాబులతో పాటు మల్లెల నాగేందర్, నాయుడు శ్రీను, నవభారత్ ఆనంద్‌లు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జూలూరుపాడు, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని జూలూరుపాడు మండలంలో లబ్దిదారులకు మంజరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పంపిణీ చేశారు. జూలూరుపాడులోని ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో 49 మంది లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, తహసీల్దార్ లూథర్ విల్సన్, సీఐ వసంత్‌కుమార్, జిలాక్ల నాయకులు లకావత్ గిరిబాబు, యదళ్లపల్లి వీరభద్రం, నున్నా రంగారావు, ఎంపీటీసీలు పెండ్యాల రాజశేఖర్, పొన్నెకంటి సతీష్, దుద్దుకూరి మధు, సర్పంచ్‌లు లావుడ్యా కిషన్‌లాల్, గలిగే సావిత్రి, బోడా శాంతిరాం, భూక్యా రాములు పాల్గొన్నారు.

## వివేకర్ధనిలో జాబ్ మేళా

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**

మండలంలోని వివేకవర్ధని డిగ్రీ, పీజీ కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంకు ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. మొత్తం 96 మంది పాల్గొనగా 36 మంది తుది జాబితాకు చేరుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జాబ్‌మేళా జరిగింది. ఐసీఐసీఐ బ్యాంక్ హైదరాబాద్ బ్రాంచ్ హెచ్ఆర్ బ్రహ్మసాయి ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, డీన్ సాయికృష్ణ, ఏవో ప్రవీణ్, వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరిలు పాల్గొన్నారు.

# దేశంలో బీజేపీ దుర్మార్గమైన పాలన సాగిస్తోంది

**- బీజేపీని నిలువరించేందుకు ప్రతిపక్షాలు ఏకం కావాలి**

**- విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**




*కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:* మోడి నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం దేశంలో దుర్మార్గమైన పాలన సాగిస్తోందని, ఇలాంటి బీజేపీని నిలువరించేందుకు ప్రతిపక్షాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శేషగిరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఢిల్లీ కార్పోరేషన్ ఎన్నికలు, దేశ వ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో చావుదెబ్బతిన్న బీజేపీకి ఈ ఎన్నికల ఫలితాలతో పతనం ప్రారంభమైందన్నారు. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఆ పార్టీ స్వయంకృతాపరాధమేనని, గత ఎన్నికల్లో 70కి పైగా స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ఎండగట్టడంలో విఫలమైన కారణంగా 17 స్థానాలకే పరిమితమైందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం, ఎంఐఎం, ఆఫ్ పార్టీల ఓట్ల చీలిక, కమ్యూనిస్టు పార్టీలకు సరైన బలం లేకపోవడం బీజేపీ గుజరాత్‌లో కలిసి వచ్చిన అంశమే కానీ నైతికంగా బీజేపీ ఓటమి పాలైనట్లేనన్నారు. రాష్ట్రంలోని టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పేరుతో జాతీయ పార్టీగా గుర్తింపు పొందడాన్ని స్వాగతిస్తున్నామని, కేవలం కుర్చీ కోసమే కాకుండా ప్రజా గళాన్ని విప్పేందుకు పార్టీ పనిచేయాలన్నారు,. ఈ సమావేశంలో సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గారాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించిన సేఫ్టీ కమిటీ మెంబర్లు

*కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్‌షాప్‌ను సేఫ్టీ కమిటీ మెంబర్లు శనివారం సందర్శించారు. నూతనంగా కోల్ టెస్టింగ్ ల్యాబ్ పక్కన నిర్మిస్తున్న ఈభవనాన్ని పరిశీలించారు. హెచ్‌వోడి టి.శ్రీకాంత్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ లు ఇంజనీర్లు, పిట్ కార్యదర్శి, ఇతర సభ్యులతో కలిసి పరిశీలించారు. ప్రొడక్షన్ లింక్‌తో పనిచేస్తున్న వర్క్‌షాప్‌లో పంపులు, మోటార్లు, గేర్ బాక్సులు, ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులు చేయడానికి అనుగుణంగా కొత్త సాంకేతికతను ఉపయోగించి ఆధునీకరించాలని, ఉద్యోగులు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇంజనీర్లు బోడా శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌ఫాషా, ఎలమందల రవి, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌టీ ఏరియాలో విద్యుత్ అధికారుల పర్యటన

*చుంచుపల్లి, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:*



మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ ఎస్ఆర్‌టీ ఏరియాలో ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న విషయంపై విద్యుత్ అధికారులు పర్యటించారు. మీటర్లు లేకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్‌ను వినియోగిస్తున్న వారిని హెచ్చరించారు. మరలా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే ఉపేక్షించేది లేదని చుంచుపల్లి ఏఈ నర్సింహారావు చెప్పారు. దీంతో స్థానిక ప్రజలు తాము గతంలో సింగరేణి క్వార్టర్లలో ఉండేవారమని, యాజమాన్యం క్వార్టర్లు ఖాళీ చేయించిన సందర్భంగా కరెంట్ కట్ చేశారని, గత్యంతరం లేకనే పోల్స్‌కు వైర్లను అమర్చుకొని విద్యుత్‌ను వాడుకుంటున్నామని, తమకు తాత్కాలిక ప్రాతిపదికన విద్యుత్ మీటర్లు ఇవ్వాలని కోరారు. విద్యుత్‌శాఖ ఎస్ఎల్ఐ వెంకటనారాయణ, లైన్‌మెన్ సదానందం, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రఘు, కిషన్, సాంబ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్త పోటీలు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:*



విశ్వహిందూ పరిషత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్త పోటీలను శనివారం నిర్వహించారు. వివిధ కేటరగిల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందించారు. ఈ నెల 18వ తేదీన ఆదివారం జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని, అందులో పత్రిభ కనపర్చిన వారు 27వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వందనపు శ్రీధర్, చిరంజీవి, రామడుగు రామకృష్ణ, ఆగుళ్ల యాకయ్య, విశ్వనాథ శర్మ, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ ప్లస్ కంప్యూటర్స్‌ను నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని హైటెక్ ప్లస్ కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ నూతన కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందిస్తూ దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలు కల్పిస్తున్న హైటెక్ ప్లస్ నిర్వాహకులు, టీవీపీఎస్ అద్యక్షుడు సతీష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, మల్లెల రామనాథం, లగడపాటి రమేష్, యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకుడు బాలు, దివ్యాంగ ఉద్యోగ సంఘాల నాయకులు జగ్గుదాస్, కళాబాబు, రెడ్డి, మేడి ప్రవీణ్‌కుమార్, కాటి నాగేశ్వరరావు, శ్రీను, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో మేముసైతం

*కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:*




రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో మేము సైతం అనే కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడుతూ... నేను నువ్వు కలిస్తే మనం.. మనం కలిస్తే జనం.. అని ప్రజలతో మమేకమైన మహ్మద్ ముస్తఫా తండ్రి జానిమాయా పేరుతో రామవరం పారిశుధ్య కార్మికులకు మూడు టైర్ల రిక్షా రజాక్ చేతుల మీదుగా అందించారు. కాలనీల్లోని ఇరుకు రోడ్లలో చెత్త సేకరించి తీసుకు వెళ్లడానికి పారిశుధ్య కార్మికులకు అనువుగా ఉంటుందని, వారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే గౌస్, శనిగరపు కుమార్, సత్తార్‌పాషా, మజీద్, గౌస్, ఖాజా, జానీ, హఫీజుద్దీన్, కొమరయ్య, చంద్రయ్య, సలిగంటి తిరుపతి, పీఆర్‌సీ రెడ్డి, దుర్గ, ప్రసాద్, అంకుష్, రెహమాన్, శ్రీనివాస్, ఆలీ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కారుణ్య నియమాక పత్రాలు అందజేసిన జీఎం పర్సనల్

*కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:* కార్పోరేట్ ఏరియా నుంచి కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్ వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు శనివారం జీఎం పర్సనల్ బసవయ్య చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందించారు. సీఎం కేసీఆర్, సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల్లో భాగంగా ముగ్గురికి నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. సంస్థలో ఉద్యోగం పొందడం ఒక అదృష్టమని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహజంచాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు, డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీవైపీఎం ముకుంద సత్యనారాయణ, సీనియర్ పీవోలు సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వివేకర్ధనిలో జాబ్ మేళా

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:*



మండలంలోని వివేకవర్ధని డిగ్రీ, పీజీ కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంకు ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. మొత్తం 96 మంది పాల్గొనగా 36 మంది తుది జాబితాకు చేరుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జాబ్‌మేళా జరిగింది. ఐసీఐసీఐ బ్యాంక్ హైదరాబాద్ బ్రాంచ్ హెచ్ఆర్ బ్రహ్మాసాయి ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, డీన్ సాయికృష్ణ, ఏవో ప్రవీణ్, వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరిలు పాల్గొన్నారు.

# చలికి గజగజ.. ప్రాణం విలవిల

**తెల్లవారక ముందే విధులకు హాజరవుతున్న పారిశుద్ధ్య కార్మికులు**
**స్వెటర్లు,మాస్కు,గ్లౌజులు లేక ఇబ్బంది పడుతున్న వైనం**
**దృష్టి సారించని ప్రభుత్వ యంత్రాంగం**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికులది కీలక పాత్ర.ఒక్కరోజు నిర్లక్ష్యం చేసిన గ్రామాలు కంపు కొట్టడం పక్కా,అలాంటి గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు చలిని సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారు.రాత్రి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతుండగా కార్మికులు మాత్రం కోడి కూతకు ముందే పనులకు హాజరవుతున్నారు.తెల్లవారక ముందే పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఉదయం 4 గంటలకే ఇంటి నుంచి బయటికి

కరకగూడెం మండలంలో 16 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. మేజర్ గ్రామ పంచాయితీ కరకగూడెంలో 8 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండగా మిగిలిన గ్రామాల్లో 4 నుంచి 5 గురు వరకు పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు. ఒక్కో గ్రామంలో కనీసం 4 నుంచి 8 కాలనీలు ఉన్నాయి.ఆయా కాలనీల్లో పారిశుద్ధ్య సేవలు చేపట్టాలంటే ఉదయం 4 గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లి మధ్యాహ్న 12 గంటలవరకు విధులు కొనసాగిస్తారు.పని చేసే వారిలో 30 నుంచి 40 ఏళ్ల లోపు వారే అధికం,కుటుంబ పోషణ చలిని సైతం తట్టుకొని జీవితాన్ని ముందకు సాగిస్తున్నారు.ప్రతి గ్రామంలో ఉదయం మురుగు కాలువలు శుభ్రం చేయడంతో పాటు ఇంటింటి నుంచి చెత్త సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించి,తడి,పొడి చెత్త వేరు చేస్తారు. చలి కాలంలో కనీసం స్వెటర్లు,మాస్కులు,గ్లౌజులు సైతం ప్రభుత్వం సమకూర్చడం లేదు.నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయితీలు కనీస చర్యలు చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది.



**తట్టుకోలేక పోతున్నం**
**సమ్మయ్య కరకగూడెం**

వారం రోజులుగా చలి తీవ్రత పెరిగింది.అయినా సరే ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వహించడం ఇబ్బందిగా ఉంది.రోడ్లు ఊడ్చే సమయంలో దుమ్ము కారణంగా శ్వాస సంబందిత సమస్యలు వస్తున్నాయి.

**అస్వస్థతకు గురౌతున్నారు**
**సుగున సమత్ భట్టుపల్లి**



చలి తీవ్రత కారణంగా చాలామంది కార్మికులు అస్వస్థకు గురి అవుతున్నారు. పని చేయకుంటే అపరిశుభ్రత పరంగా వచ్చే ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని తప్పని పరిస్తితుల్లో విధులు నిర్వహిస్తున్నాం. చలి తట్టుకోలేక మద్యమద్యలోచలి మంట కాచుకుంటూ పని చేస్తున్నాం.

**ఇబ్బందులు పడుతున్నాం**



గ్రామ పంచాయితీల్లో పలు అబివృద్ది పనులకు చేసిన బిల్లులు ఇప్పటి వరకు క్లియరెన్స్ కాలేదు.చలి కాలంలో పారిశుద్ధ్య కార్మికులు రక్షణ కవచాలు ఇచ్చే గైడ్‌లెన్స్ నూతన గ్రామ పంచాయితీ చట్టంలో ఉందో లేదో తెలియదు.దీని పై అధికారులు సైతం ఎలాంటి అవగాహన కల్పించలేదు.నిధులు లేక గ్రామ పంచాయితీ పాలన కుంటు పడుతోంది.

**ఊకే రామనాథం కరకగూడెం సర్పంచ్..**

# కోరగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

**-రాష్ట్ర మంత్రులు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని**
**-సీపీఎం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం**
**-అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వాసితుల తరపున పోరాడాలని నిర్ణయం**



*చర్ల ప్రభాతవార్త :*

సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల నిర్వాసితులవుతున్న కోరెగడ్డ భూ నిర్వాసితులకు న్యాయబద్ధంగా ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వాసితుల పోరాట కమిటీ అధ్యక్షులు సిపిఎం మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు అధ్యక్షతన అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల సమావేశాన్ని నిర్వహించారు. కోరెగడ్డ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా తీర్మానాన్ని చేసింది. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటం చేయాలని నిర్ణయించారు. ఈ అఖిలపక్ష సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మిడియం బాబురావు మాట్లాడుతూ.. 10 దశాబ్దాలకు పైగా 2000 కుటుంబాలు, 2700 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారని, వీరందరికి నష్టపరిహారం పొందే హక్కు 2013 భూ సేకరణ చట్టం కల్పించిందని పేర్కొన్నారు. భూసేకరణ చట్టాన్ని ప్రభుత్వం ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై కోరెగడ్డ నిర్వాసితులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. చట్టాలను, రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని పేర్కొన్నారు. అందరం ఐక్యంగా పోరాటం చేయడం ద్వారా నిర్వాసితుల న్యాయం జరుగుతుందని తెలిపారు.

**-పరిహారం కోసం ఐక్యంగా పోరాడుదాం .. అఖిలపక్షం నాయకులు**

కోరగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఐక్యంగా పోరాటం చేద్దామని, ఈ పోరాటంలో ప్రజాప్రతినిధిగా తాను కచ్చితంగా పాల్గొంటారని పోరాటం ద్వారానే ప్రభుత్వాన్ని ఒప్పించగలమని నిర్వాసితుల హక్కుల కోసం సిపిఎం నిర్వహించే అన్ని పోరాటాలకి తాము అండగా ఉంటామని అఖిలపక్షం నాయకులు ఎంపీపీ కోదండ రామయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి,సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద నాయకులు కొండా చరణ్,తుడుం దెబ్బ నాయకులు తాటి రామకృష్ణ

తెలిపారు. టిఆర్ఎస్ కోరగడ్డ నిర్వాసితులకు ప్రభుత్వం తప్పనిసరిగా న్యాయం చేయాల్సిన అవసరం ఉందని టిఆర్ఎస్ నాయకులు దొడ్డి తాతారావు అన్నారు. నిర్వాసితుల సమస్యపై మండల టిఆర్ఎస్ పార్టీ తరపున ఇప్పటికే మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చామని భవిష్యత్తులోనూ నిర్వాసితులకు న్యాయం కోసం చర్ల మండల టిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని నిర్వాసితుల కోసం సిపిఎం నిర్వహించే పోరాటాలను బలపరుస్తామని అఖిలపక్షంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి నిర్వాసితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేద్దామని తెలిపారు. నిర్వాసితులకు పరిహారం ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులు చేసే ఐక్య పోరాటాల్లో కాంగ్రెస్ ముందు భాగంలో ఉంటుందని అందరం కలిసి పోరాటం చేద్దామని పేర్కొన్నారు.

**-మంత్రులు స్పందించాలి :**
**సిపిఎం రాష్ట్ర నేత మచ్చ వెంకటేశ్వర్లు**

కోరగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించే విషయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ స్పందించాలని నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయాలను అడ్డుకోవాలని, ముఖ్యమంత్రి మీద రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి నష్టపరిహారం చెల్లించే విధంగా చేయాలని డిమాండ్ చేశారు.ఈ పోరాటంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఆదివాసీ సామాజిక సంఘాలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. చట్టాలను రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంగిస్తుందని విమర్శించారు. తాతల, తండ్రుల కాలం నుంచి సాగులో ఉన్న దళిత గిరిజన బలహీన వర్గాల రైతులకు అన్యాయం జరిగితే సిపిఎం సహించేది లేదని హెచ్చరించారు. నిర్వాసితులందరి తరపున సమస్యల ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కే.బ్రహ్మాచారి, బందెల చంటి, సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, ప్రజాపందా నాయకులు సాయన్న, సతీష్, ప్రజా సంఘాల నాయకులు వరలక్ష్మి శ్రీకల, వార్డు మెంబర్ లక్ష్మి, సూరమ్మ, స్వరూప, రాజా తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన,



పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# మరోసారి కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా పొదెం వీరయ్య

**-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఏఐసీసీ అద్యక్షుడు మల్లికార్జునకార్గే, టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డిలు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను రెండవసారి నియమించారు. దీంతో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. బాణా సంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ .. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ జిల్లా కాంగ్రెస్ పార్టీని బలంగా తయారు చేస్తున్న పొదెం వీరయ్యను మరొక సారి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం హర్షించదగ్గ విషయమని, ఇది జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు చాలా ఆనందకరమైన విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవికుమార్, టీపీసీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, నాయకులు బంధం శ్రీనివాస్‌గౌడ్, ఎం.ఏ.జలీల్, వెంకటేష్, రవీందర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపునకు మహిళా లోకం కదం తొక్కాలి

**5వేల మందితో మహిళా కాంగ్రెస్ మహాసభ నిర్వహించుకుందాం**

**సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క**




*ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :*
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క శనివారం పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు, సంఘం విస్తరణ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. మహిళా సంఘాన్ని బలోపేతం చేయడం కమిటీ నిర్మాణం చేసుకొని రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ రోల్ మోడల్‌గా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య అధ్యక్షతన జరిగిన జిల్లా మహిళా కార్యవర్గ సమావేశానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలో అధికరణలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వాలు నిత్యావసర ధరలతో సహా వంట గ్యాస్ ధరలు అన్ని రకాల ధరలను విపరీతంగా పెంచాలని ఆయన పేర్కొన్నారు. ధరల పెరుగుతలపై దేశంలో, రాష్ట్రంలో మహిళలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని విక్రమార్క అన్నారు. ఆయా ప్రభుత్వాల వైఫల్యాలను మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'ఖమ్మం ఈస్తటిక్స్' పురస్కారాల సభ

**ప్రముఖ కవుల మధ్య కథా సంకలనం పుస్తకావిష్కరణ**

**ఖమ్మం జిల్లా చరిత్రలో నూతన అధ్యయనం 'ఖమ్మం ఈస్తటిక్స్'**





*ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*
ఖమ్మం జిల్లా చరిత్రలో సాహిత్య పునరుత్తేజం చెందేందుకు 'ఖమ్మం ఈస్తెటిక్స్' ప్రారంభించిన సాహిత్య పురస్కారాల సభకు 'తేక్‌వ్యూక్లబ్' వేదికైంది. దేశ నలుమూలల నుండి తెలుగు భాషా కవులు రాకతో ప్రాంగణం కవిత్వ పరిమళాలు వెదజల్లింది. ఆధనయంతం ఎంతో గంభీరంగా, ఆలోచనాయతీంగా సాగిన ఈ సభ ద్వారా ఖమ్మం ఈస్తటికన్స మరో అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ప్రముఖ ప్రారంభ ఆహ్వానాలతో ప్రారంభమై సభాధ్యక్షులు పి రవిమారుత్ తొలి పలుకుల అనంతరం వేదిక నలంకరించిన అతిథుల ఉపన్యాసాలతో ఉర్రుతలూగింది. తెలుగు సాహిత్య అభివృద్ధికై గత కొన్ని నెలలుగా ఖమ్మం ఈస్తటిక్స్ బాధ్యులు దేశవ్యాప్తంగా వివిధ దేశాల తెలుగు కవుల కవిత్వం, కథలను పోటీలకు ఆహ్వానించింది. సుమారు 120కవిత్వ సంకలనాలు, 100కు పైగా కథలు పోటికి పంపబడ్డాయి. ఖమ్మం ఈస్తటిక్స్ బాద్యులు అన్నింటిని క్షుణ్ణంగా పరిశలించి ఉత్తమ కవితా సంపుటిని, కథలను ఎంపిక చేశారు. ఉత్తమ కవితాసంపుటిగా పసునూరి శ్రీధర్‌బాబు వ్రాసిన 'నిదురపోని మెలకువ చెప్పి కల' మొదటి పురస్కారానికి ఎంపికైంది. ప్రోత్సాహక పురస్కారాలకు రేఖాజ్యోతి వ్రాసిన ఆగినచోటు నుంచే మళ్ళీ , కోడె భారతి వ్రాసిన ఎన్నో రంగుల చీకటి ఎంపికైయ్యారు. కథా పురస్కారాలలో మొదటి పరస్కారం సయ్యద్ సలీం వ్రాసిన హారామీ, 23వ పురస్కారానికి దేశరాజు వ్రాసిన సహాజా సహజం, తృతీయ పురస్కారానికి మారుతీ పౌరోహితం వ్రాసిన కుశలంబే కదా ఆంజనేయ ఎంపికైయ్యాయి. మరో 9కథలు సీహెచ్ సీత, దాట్ల దేవదానం, చంద్రశేఖర్, సింహప్రసాద్, కెవారి ప్రసాదరావు, పెనుమాక రత్నాకర్, కృపాకర్ పోతుల, శరత్‌చంద్ర, కిరణ్ జమ్ములమడక వ్రాసిన కథలతో కథా సంకలనం ' ఖమ్మం ఈస్తటిక్స్ కథలు' పేరున పుస్తక ఆవిష్కరణ అట్టహాసంగా జిరగింది.



సభకు అతిదులుగా ఖాదర్, మధ/రాంతకం, ఎల్ఎస్ఆర్ ప్రసాద్, లక్ష్మీనర్సయ్య, ఖాదర్‌బాబు, పెద్దింటి అశోక్‌కుమార్, వెంకటకృష్ణ, రమణమూర్తి, కుప్పిలి పద్మ, వంశీకృష్ణ, నీరజ, రగు, అనిల్‌డ్యానీలు హాజరైయ్యారు. ఖమ్మం ఈస్తటిక్స్ కమిటీ ప్రసీన్, సీతారం, మువ్వా శ్రీనివాసరావు, రవిమారుత్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంతో ఉన్నతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. బహుమతులు గెలుచుకున్న కవులకు నగదు పురస్కారాలు, షీల్డ్ బముకరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికి ఖమ్మం ఈస్తటిక్స్ ధన్యవాదాలు తెలిపారు.

# నాకు న్యాయం చేయండి మోసగాళ్ళుపై చర్య తీసుకోండి

*ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*
వృద్ధాప్య దశలో ఆసరాగా ఉంటుందనే ఉద్దేశ్యంతో భారతీయ జీవిత భీమా సంస్థ సత్తుపల్లి బ్రాంచ్‌లో ఎల్ఐసీ ఏజెంట్ ద్వారా రెండు పాలసీలు తీసుకున్నానని, పాలసీ నుండి డబ్బు వచ్చే సమయంలో నాకు తెలియకుండా నా మనవడు నమ్మించి అక్కడ ఉండే ఏజెంట్ల సహకారంతో పేపర్లపై సంతకాలు చేయించుకుని తన పేరు మీదకు మార్చుకున్నాడని కక్కిరాల సీతామహాలక్ష్మీ ఆరోపించారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతామహాలక్ష్మీ మాట్లాడుతూ.... నా మనవడు, అతని భార్య నన్ను కొట్టి ఇంట్లో తన పేరున ఉన్న ఇంటి కాగితాలు, 50కాసుల బంగారం, రూ. 5లక్షల డబ్బు, ఎల్ఐసీ బాండ్లను ఎత్తుకెళ్ళారని కన్నీటి పర్యంతమైంది. ఈ విషయమై సత్తుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై వరంగల్ ఐజికి ఫిర్యాదు చేశానని తెలిపారు. అయినా సత్తుపల్లి పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. తనను చంపేందుకు ప్రయత్నం



చేస్తున్నారని కన్నీరు పెట్టుకున్నారు. నాకు తెలియకుండా నా పేరున ఉన్న ఇంటి పత్రాలను, ఎల్ఐసి బండ్లను తన పేరు మీదకు మార్చుకున్న నా మనవడు అతని భార్యపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికా రులను వేడుకున్నారు.




## హైకోర్టు పర్సనల్ సెక్రటరీలుగా ఎస్‌బిఐటీ విద్యార్థులు

*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*



తెలంగాణ హైకోర్టు పర్సనల్ సెక్రటరీలుగా ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఎ చదువుతున్న కొమ్మినేని లలిత, ఈఈఈ చదువుతున్న వల్లంకొండ సుమతి ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఇటీవల ఈ పోస్ట్‌కు సంబంధించిన పరీక్ష వ్రాసిన వారు ఆ పరీక్షలో ఉత్తీర్ణులై ఈ ఘనతను సాధించినట్లు ఆయన వివరించారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థులు హైకోర్టులో ఉద్యోగాలు పొందడం గర్వకారణం అన్నారు. తమ కళాశాలలో విద్యార్థుల లక్ష్యానికి అనుగుణంగా వారిలో నైపుణ్యం పెంపొందించి విద్యా బోధన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే పలు బహుళ జాతి కంపెనీలలో ప్లేస్‌మెంట్లతో పాటు ఇటువంటి ప్రాముఖ్యత కలిగిన ఉద్యోగాలను తమ విద్యార్థులు సాధిస్తున్నారని ఆయన తెలిపారు. దీనికి కృషి చేస్తున్న అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. తల్లిదండ్రులు కూడా ఇటువంటి మరిన్ని విజయాలు సాధించేందుకు వారి తోడ్పాటును ఇదే తరహాలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రీ, ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్, అకాడమిక్ డైరెక్టర్లు డా॥ ఎవివి శివప్రసాద్, డా॥ సుభాష్‌చందర్, జి ప్రవీణ్‌కుమార్‌లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సింగరేణి డే వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

*కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:*



సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కమిటీ అధికారులతో జీఎం పర్సనల్ బసవయ్య సమీక్షిం చారు. హెడ్డాఫీస్‌లో అధికారులతో ఏర్పాట్లపై ఆయన చర్చించారు. డిసెంబర్ 23వ తేదీన ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రధాన వేడుకలను నిర్వహించనున్నామని, ఈ వేడుకల ఏర్పాట్లపై కమిటీ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ముందుగా పతాకావిష్కరణ ఉంటుందని, ఆ తరువాత స్టాల్స్ ఏర్పాటు, వాటి ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ వేడుకలకు సింగరేణీయులు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు హాజరవుతారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జీఎం ఐటీ రాంకుమార్, ఏజీఎం సేఫ్టీ కేజీ తివారి, రఘుకుమార్, కిరణ్‌కుమార్, రాజీవ్‌కుమార్, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాలమహానాడు నాయకులు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం రామాటాకీస్ ఏరియాలో జరిగిన ఆర్ఎంపీ వైద్యుడు గడ్డం విజయభాస్కర్ కుమార్తె సౌందర్య దీప్తి - వీరేందర్‌ల వివాహ వేడుకలో మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, వాడపల్లి రమేష్‌బాబు, ఈశ్వర్, వెంకట్, బిట్ల రమేష్‌లు పాల్గొన్నారు.




# ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10:** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల(టీటీడబ్ల్యూఆర్‌డీసీ) మణుగూరు నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి.స్వప్నకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ప్రాధాన్యత వివరించారు. మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు, అధికారుల విధులు, హక్కుల ఉల్లంఘన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విష్ణుమూర్తి, సత్యనారాయణ, అపర్ణ,




బి.సుజాత, ఎం.బాలాజీ, పి.రమాదేవి, స్మృతి తదితరులు పాల్గొన్నారు.
బి.రాజేష్, ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్, జగపతి,

## చంద్రబాబు నాయుడు బహిరంగ సభ విజయవంతం చేయండి

**కరకగూడెం,ప్రభాతవార్త:**



టీడీపీ జతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు తెలంగాణ లోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆద్వర్యంలో ఖమ్మం జిల్లాలో భారీ భహిరంగ సభ ఈ నెల 21వ తేదీ నిర్వహిచనున్నారు.ఈ సభకు పినపాక నియేజక వర్గం నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలి వేళ్లాలని టీడీపీ పినపాక నిమోజక వర్గ సమన్వయ కర్త చందా మధు కోరారు.అలాగే బహిరంగ సభతో టీడీపీకీ తెలంగాణలో పూర్వ వైభవం రావడం ఖాయమని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే టీడీపీ తరఫున పినపాకలో పోటీలో ఉంటానని అయన తెలిపారు.

## మణుగూరు డివిజన్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10:**



మణుగూరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం మణుగూరు డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జి.నర్సింహారావు, కార్యదర్శిగా ఎన్.రాజు, గౌరవ అధ్యక్షులుగా కె.ముత్యాలు, ఉపాధ్యక్షులుగా ఎ.ఆదినారాయణ, ఎన్.సాయి, కోశాధికారిగా యు.సంపత్‌కుమార్, ఈసీ మెంబర్లుగా జి.అరుణ, వి.ఎల్లమ్మలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ నూతన కమిటీ ఎన్నికను రాష్ట్ర సహాయ కార్యాదర్శి కె.కృష్ణవేణి, జిల్లా అధ్యక్షులు సాదిక్‌పాషా సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అసోషియేట్ ప్రసిడెంట్ అజ్మీర రామ్‌రవి, జిల్లా కార్యదర్శి దినేష్, ట్రెజరర్ దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోర్‌మాటి సమ్మేళనం

**పాల్వంచ, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణంలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఆదివారం నాడు పట్టణ, మండల పరిధిలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, అన్ని రంగాల్లోని బంజారాజాతి బిడ్డలు అందరూ స్వచ్ఛందంగా నిర్వహించతలపెట్టిన గోర్‌మాటి సమ్మేళనం 2022 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు భోగ్‌బండారో జటావత్ మోతిలాల్ ఆధ్వర్యంలో ఉంటుందని, 10.30 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు, 11.40 గంటలకు కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యుల పరిచయం, మద్యాహ్నం 12 గంటలకు వనభోజనం ఉంటుందని అన్నారు. 1.20గంటల నుంచి పర్వతారోహకులు బి.యశ్వంత్ నాయక్, మలావత్ పూర్ణాలకు సన్మాన కార్యక్రమం ఉంటుందని, ముఖ్య అతిథుల ప్రసంగం తరువాత మరలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ప్రముఖ గాయని మాలోత్ కార్తీకచే పాటలు, సభా కార్యక్రమాల ముగింపు కార్యక్రమం ఉంటుందని, బంజారా సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కోనేరు రంగారావు సిఫారస్సులు అమలు చేయాలి

### -ఆదివాసీ సేన జిల్లా కో-కన్వీనర్ వజ్జ జ్యోతిబసు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10:** ఏజెన్సీలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, పినపాక నియోజకవర్గంలో కోనేరు రంగారావు సిఫారస్సులను అమలు పరచాలని ఆదివాసీ సేనా జిల్లా కో-కన్వీనర్ వజ్జ జ్యోతిబసు అన్నారు. ఆయన శనివారం ఆదివాసీ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కోనేరు రంగారావు నేతృత్వంలో అనేక సిఫారస్సులు చేసినప్పటికీ వాటి అమలుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను అధికారులు తక్షణమే అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ సేనా నాయకులు సోడె రవి, రమేష్, పూనెం నాగరాజు, బండారి కృష్ణ, ముత్తయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు మున్సిపాలిటీలో అనేక సమస్యలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10:**



మణుగూరు మున్సిపాలిటీలో అనేక రకాల సమస్యలు ఉన్నాయని ప్రధానంగా పారిశుద్ధ్యం అద్వానంగా ఉందని మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నే రవి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారితోపాటు ఆదర్శనగర్, సుందరయ్యనగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్రలో భాగంగా పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారిపైన అనేక సమస్యలు ఉన్నాయన్నారు. సమస్యలే ప్రధాన ఎజెండగా పాదయాత్ర నిర్వహిస్తున్నామని, మున్సిపాలిటీని గ్రామపంచాయతీగా మార్చాలని, 100 రోజుల పని కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారని అన్నారు. అంతర్గత రహదారుల పక్కన డ్రైనేజీలు చెత్త చెదారంతో నిండిపోయి దుర్వాసన కొడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బండి జగదీష్, దారాజు నాగేశ్, సురేష్, కొయ్యాడ సాంబశివరావు, ఈసం నరేందర్, కమటం భాస్కర్, కామిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ క్లీనింగ్ పనులు పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10:** మణుగూరు మున్సిపాలిటీలోని ఆదర్శనగర్ నందు డ్రైనేజీ క్లీనింగ్ పనులు శనివారం బీఆర్ఎస్ పార్టీ మణుగూరు పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, షేక్‌బాబ్‌జానీ, తుంగల చంద్రకళ, యువజన నాయకులు బొశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్,



బానోత్ రమేష్, వెంకటేష్, దుర్గా, సంపత్‌బాబు, సరేందర్‌పటేల్ పాల్గొన్నారు.

## అన్ని రకాలుగా గ్లోబల్ కంపెనీ కార్మికులకు న్యాయం చేయాలి

### -ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గ్లోబల్ కోల్ వాషరీలో పని చేసే కార్మికులకు కంపెనీ అన్ని రకాలుగా న్యాయం చేయాలని, ఎవరికి టెండర్ వచ్చినా కార్మికులు అందర్ని విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్.లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా గ్లోబల్ కోల్ వాషరీ ప్లాంట్ వద్ద కార్మికులతో సమావేశమై మాట్లాడారు. గ్లోబల్ కంపెనీ కార్మికులకు న్యాయం చేయకుంటే ఊరుకునేది లేదని కార్మికుల పక్షాన పోరాడుతామన్నారు. తొలుత కార్మికులు కంపెనీని త్వరలో మూసి వేస్తున్నారని, తమకు రావాల్సిన గ్రాడ్యుటీ, పీఎఫ్ చెల్లించాలని, హెల్త్ చెకప్ చేయాలని,



ఎవరికి టెండర్ వచ్చిన అందరికి అవకాశం కల్పించేలా చూడాలనే తదితర సమస్యలను ఏఐటీయూసీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. అన్ని రకాలుగా కార్మికులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని, కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని ఆయన అన్నారు. ఏఐటీయూసీ కార్మికులకు అండగా ఉండి సమస్యలు పరిష్కరించేలా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి అక్కి నర్సింహారావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# టిపిసిసి కమిటిలో రాంరెడ్డి సోదరులకు ప్రాధాన్యత

## - కామేపల్లి కాంగ్రెస్‌లో వెల్లివిరిసిన ఆనందం- ఆనందోత్సాహంతో స్వీట్లు పంపిణీ

కామేపల్లి, ప్రభాతవార్త:
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజకీయ వ్యవహారాల ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యుడిగా కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇల్లందు నియోజకవర్గ కో ఆర్డినేటర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం నియమితులయ్యారు.ఏఐసీసీ కమిటీ సారధ్యంలో టీపీసీసీ ప్రకటించిన రాష్ట్ర కమిటీలో ఇరువురు రామిరెడ్డి సోదరులకు సముచిత స్థానం లభించింది.వారి నియామకం పట్ల మండల కాంగ్రెస్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.రామ్‌రెడ్డి సోదరుల కృషిని గుర్తించి టీపీసీసీలో అరుదైన ప్రాధాన్యతను కల్పించటం ప్రశంసనీయమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,



జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయబారపు కవిరాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికోల్లు సైదులు, యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకటనర్సయ్య, మాలోత్ బావ్‌సింగ్, ఆలోత్ శివ, భూక్యా శ్రీరాములు, మాలోత్ ప్రేమ్‌కుమార్, ఆలోత్ మోహన్, గండు సాగర్, బోడ రాజేష్, వినోద్ సీనియర్ పార్టీ నాయకులు భూక్యా లాలునాయక్, కొర్ర రాములు, బండి నర్సింహారావు అన్నారు.రామ్‌రెడ్డి సోదరులను నియమించినందుకు వారు ఏఐసీసీ, టీపీసీసీకి రాష్ట్ర పార్టీ రథసారథి రేవంత్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రామ్‌రెడ్డి సోదరుల నియామకంతో కామేపల్లి కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.ఆనందోత్సాహంతో టపాసులు కాల్చి సందడి చేశారు.స్వీట్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.




## ముఖ్యమంత్రిని సత్కరించిన దిండిగాల



ఇల్లెందు, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని, భారత రాష్ట్ర సమితి పార్టీగా మార్చును అంగీకరిస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఎన్నికల కమిషన్ రాసిన లేఖపై సంతకం చేసిన సందర్భంగా ఆ సమావేశానికి హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ముఖ్యమంత్రిని సత్కరించారు. తెలంగాణ భవన్లో జరిగిన మొదటి సమావేశంలో పాల్గొన్న దిండిగాల ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సత్కరించినట్లు తెలిపారు.

## ముచ్చర్లలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం ముచ్చర్లలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ అధ్యక్షులు తీర్థాల చిదంబరరావు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మాట్లాడుతూ....అందుబాటులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.సొసైటీ ఉపాధ్యక్షులు కాత్రాల రోశయ్య, సీఈవో గాదె నాగయ్య, రైతులు సీతయ్య, వెంకటేశ్వర్లు, వీరనాగులు, బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హన్మంత్‌నాయక్ దంపతుల అన్నదానం





కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :
కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 37వ,రోజు కామేపల్లి అయ్యప్ప భక్తమండలి పీఠంలో పీఠం గురుస్వాములు తంగెళ్ళపల్లి తిరుపతయ్య గురుస్వామి, కన్నమాల రాంబాబు స్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, తాతా నరేష్ స్వామి ఆధ్వర్యంలో పడిపూజను శనివారం సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కామేపల్లి వాస్తవ్యులు హన్మంతునాయక్ వారి ధర్మపత్ని వసంత వారి పుత్రికలు శుభశ్రీ , కన్యశ్రీ పడిపూజాలో పాల్గొని అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దుంపటి ఉపేందర్ స్వామి, గొట్ట మురళి స్వామి, కాశీబోయిన నవీన్ స్వామి, రాజేష్ స్వామి, హీరాలాల్ స్వామి, బంజారా వెంకన్న స్వామి , కొమ్మినేని సత్యమయ్య, కాలు స్వామి, పేరసాని సందీప్, పడిపూజ, అన్నదానంలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పల ఇరుముడి



కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మాలదారుల ఇరుముడి, శ్రీరామచంద్రస్వామి వారి మాలదారుల ఇరుముడి కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ శనివారం పాల్గొన్నారు.సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కార్యక్రమంలో మాలదారులతో కలిసి పూజలు నిర్వహించారు.

## పిచ్చానాయక్‌కు సన్మానం



కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:
గిరిజన మోర్చా ఆధ్వర్యంలో భూక్యా పిచ్చానాయక్‌ను బీజేపీ మండల అధ్యక్షులు జర్పుల రామారావు అధ్యక్షతన శనివారం కామేపల్లిలో నిర్వహించిన సమావేశంలో బీజేపీ అటవీ భూ పరిరక్షణ రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జాలె శ్రీను యాదవ్‌లు ఘనంగా సన్మానించారు.పిచ్చానాయక్ ఎన్ఆర్ఐ సాఫ్ట్‌వేర్.రాష్ట్ర కమిటీలో ఐటీ సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు గాను అభినందిస్తూ మండల కమిటీ, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకుల సారథ్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌నాయక్, రమేష్‌నాయక్, జిల్లా నాయకులు రాజేందర్, యువమోర్చా మండల అధ్యక్షులు కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ కమిటీలు ఏర్పాటు

కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామంలో రెండు బూత్‌లకు శనివారం బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీను యాదవ్ సారథ్యంలో కమిటీలను ఏర్పాటు చేశారు. బూత్ కమిటీ అధ్యక్షులుగా సత్తి గోపి యాదవ్, అర్రెం నాగేంద్రబాబు దొర ఎన్నికైనట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.మరి కొంతమంది యువత భారతీయ జనతా పార్టీలో చేరేందుకు ఆసక్తిని కనబరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## సింగరేణి కాలనీల్లో కోతుల పట్టివేత



ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే కాలనీ, ఓల్డ్ కాలనీల్లో కోతుల బెడదను నివారించే చర్యల్లో సింగరేణి అధికారులు సన్నద్ధం అయ్యారు. కాలనీల వాసులు కోతులతో పడుతున్న బాధను దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం 500 కోతులను పట్టడానికి కాంట్రాక్ట్ ఇచ్చినట్లు యాజమాన్యం తెలిపింది. సంబంధిత కాంట్రాక్టర్ గత వారం రోజులుగా కోతులు పడుతున్న వెల్లడించారు. పట్టిన కోతులను భద్రాచలం దగ్గరలోని చింతూరు అడవుల్లో వదిలి వేస్తున్నట్లు సదరు కాంట్రాక్టర్ తెలిపినట్లు యాజమాన్యం వివరించింది. జేకే కాలనీ, ఓల్డ్ కాలనీ వాసులు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీఆర్పీకి ఆర్థిక సాయం అందజేత



కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కామేపల్లి కాంప్లెక్స్ సీఆర్పీ గుగులోత్ మోహన్ కి ఎంఐసీ కో ఆర్డినేటర్, తోటి సీఆర్పీలు శనివారం రూ. 5వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఖమ్మం వైద్యశాలకు వెళ్లి మోహన్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించి అధైర్య పడవద్దన్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆర్థిక సాయం అందజేసిన వారిలో ధారావత్ బాలాజీ, సీఆర్పీలు భూక్య సక్రామ్, భూక్య రమేష్, లాకావత్ చందులాల్, అజ్మీర సూరిబాబు ఉన్నారు.

# జల్సా దొంగల అరెస్ట్

## 87.5 గ్రాముల బంగారం, 30 తులాల వెండి

## 18,500 నగదు, సెల్‌ఫోన్, లాప్‌టాప్ సీజ్

## ముగ్గురు నిందితుల రిమాండ్



**జనగామ, డిసెంబరు10 ప్రభాతవార్త :**
తాళంవేసిన ఇండ్లే టార్గెట్‌గా పెట్టుకుని జల్సాలకోసం దొంగతనాలు చేస్తున్న దొంగల ముఠాను జనగామ పోలీసులు చేధించారు. ఈసంఘటనపై జనగామ డీసీపీ పి.సీతారాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత కొద్దిరోజులుగా జనగామ జిల్లాకేంద్రంలో ముగ్గురు నిందితులు జల్సాలకు అలవాటుపడి తాళంవేసిన ఇళ్లను టార్గెట్‌గా పెట్టుకుని పలు దొంగతనాలకు పాల్పడడాన్ని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు ప్రత్యేకంగా విభాగాలను ఏర్పాటు చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు దేవరాజుల అనిల్, మొటికె మహేష్, మరొక మైనర్ బాలుడిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని డీసీపీ తెలిపారు. పట్టుబడిన నిందితుల నుంచి 87.5గ్రాముల విలువగల బంగారం, సుమారు నాలుగులక్షల ఇరవైతొమ్మిదివేల ఎనిమిదివందల ఎనబై ఏడు రూపాయలు, 30తులాల వెండి ఆభరణాలు, 18,500నగదు, ఒక లెనోవా లాప్‌టాప్, మరొక సెల్‌ఫోన్ సీజ్‌చేయడం జరిగిందన్నారు. గత కొద్దిరోజులుగా జనగామలో జరుగుతున్న దొంగతనాలకు చెక్‌పెట్టేందుకు వెస్ట్‌జోన్ జనగామ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ఈ కేసును చేధించడం జరిగిందని, కేసును చేధించిన జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఐ రఘుపతి, పోలీస్ బృందాన్ని డీసీపీ అభినందించారు.

# వీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం



**జనగామ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త :**
విద్యార్థులకు తాను అండగా ఉంటానని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో శనివారం వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ్ర ప్రవీణ్ అధ్యక్షతన అంతర్జాతీయ మానవ హక్కులది నోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జెఎస్ఎఫ్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సుల్తాన్‌రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా సుల్తాన్‌రాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ రాష్ట్ర సాధన ద్వారా మన హక్కులు కాపాడుకో గలుగుతున్నామని, గ్రామాల్లో ఉన్న మూడాచారాలు ప్రాలద్రోలేది చదువుకున్న విద్యార్థులు మాత్రమే అని సూచించారు. జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షులు మంగళంపల్లి రాజు, జిల్లానాయకులు అనిల్‌చౌహాన్, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ అనిత, అన్వేషన్, బింగి నర్సింహులు, అఫ్రోజ్ పాల్గొన్నారు.



# రజకులకు ఐదులక్షల బీమా ఇవ్వాలి



**పాలకుర్తి, డిసెంబరు10 ప్రభాతవార్త :**
రజకులకు ఐదులక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించి మోపెడ్ వాహనాలు కరెంటు, ఇస్త్రీపెట్టేను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని రజక వృత్తిదారుల సంఘం మండలశాఖ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో రజక సొసైటీ భవనంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ స్థలాలలో మోడ్రన్ దోబీగార్డ్‌లు నిర్మిస్తామని, ప్రభుత్వ ఆస్పత్రిలో, విద్యాసంస్థలలో హాస్టల్‌లో వృతినతపని రజకులకు ఇస్తామని ప్రభుత్వం నేటికి అమలు చేయాలని అన్నారు. అలాగే 50సంవత్సరాలు నిండిన ప్రతీ రజక వృత్తిదారునికి మూడువేల పెన్షన్ ఇవ్వాలని, రజకులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, డ్రై క్లినిక్ షాపులకు 500యూనిట్లు చేయాలని, ఎల్‌టీ 2నుంచి ఎల్‌టీ 4కు మార్చాలని కోరారు. కార్యక్రమంలో చిట్యాల ఎల్లయ్య, సోమయ్య, సంపత్, వెంకన్న, సురేష్, ఎల్లయ్య, ఎల్లమ్మ, లక్ష్మి, సోమయ్య పాల్గొన్నారు.

# ఆదర్శ ఆటోయూనియన్ డ్రైవర్లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి




**బచ్చన్నపేట, డిసెంబరు10 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని ఆదర్శ ఆటోయూనియన్ కాలనీలో సొంత ఇంటిస్థలం ఉన్నందున అదే స్థలంలో ఆటోడ్రైవర్లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి రాపర్తిరాజు డిమాండ్‌చేశారు. శనివారం రోజున బచ్చన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన ఆదర్శ ఆటోయూనియన్ సమావేశంకు బొలుగుల లక్ష్మణ్ అధ్యక్షత వహించగా రాపర్తి రాజు మాట్లాడారు. సమావేశానికి ముందు నూతనంగా నిర్మించుకున్న ఆటోయూనియన్ గద్దెపై సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఆదర్శ ఆటోయూనియన్ సభ్యులు చిట్టి రూపంలో ఏర్పాటు చేసుకుని సొంత ఇంటిస్థలం ఉన్నవారికి మూడులక్షల రూపాయలు ఇంటినిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని ఆటో కార్మికులకు అమలు చేయాలని వారు కోరారు. సమావేశంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సీఐటీయు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, మండల కన్వీనర్ అన్నెబోయిన రాజు, ఆటోయూనియన్ మాజీ అధ్యక్షులు పస్తం ఐలయ్య, సందెల లక్ష్మణ్, మినులాపురం కనకయ్య, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.




# నీట్‌లో తిరుమలకుంట విద్యార్థిని ప్రతిభ

## కరీంనగర్ కళాశాలలో ఉచిత ఎంబిబిఎస్ సీటు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**
ఇటీవల విడుదల కాబడిన నీట్ 2022 పరీక్షా ఫలితాలలో ఆల్‌ఇండియా స్థాయిలో అశ్వారావుపేట మండల విద్యార్థిని ప్రతిభ కనబర్చి కరీనంగర్ కళాశాలలో ఉచిత ఎంబిబిఎస్ సీటు సాధించడం జరిగింది. మండల పరిదిలోని మారుమూల గ్రామమైన తిరుమలకుంట గ్రామానికి చెందిన పానుగంటి లక్ష్మణరావు-దేవి దంపతుల కుమార్తె లావణ్య 10వ తరగతి వరకూ అశ్వారావుపేట మండలంలోనే విద్యాభ్యాసం జరగ్గా 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 10/10 జిపి మార్కులు సాధించింది. అనంతరం ఇంటర్మీడియట్ ఖమ్మం కళాశాలలో బైపిసి చదివి 944/1000 మార్కులు సాధించింది. కాగా 2022-23 నీట్ ఎంట్రన్స్‌లో 1,25,000ల ర్యాంకు సాధించి ఏ కేటగిరిలో కరీంనగర్‌లోని ప్రతిమ కళాశాలలో ఎంబిబిఎస్ ఉచిత సీటును సాధించడం జరిగింది. మారుమూల గ్రామమైన తిరుమలకుంట నుండి ఓ వ్యవసాయ రైతు కూతురు అయిన లావణ్య ఉత్తమ ప్రతిభతో ఎంబిబిసి ఎస్ సీటు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా లావణ్య ఉచిత ఎంబిబిఎస్ సీట్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి మిత్రులు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

# సమాచారం మాకు..బహుమతి మీకు

## -మావోయిస్టుల కదలికలు ఏర్పడితే సమాచారం ఇవ్వాలి



**కాటారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో చిచ్చుపెట్టేందుకు మావోయిస్టు యాక్షన్ టీం కాటారం సబ్ డివిజన్ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మావోయిస్టుల వివరాలతో కూడిన సమాచారం మాకు..బహుమతి మీకు అనే నినాదంతో మావోయిస్టుల ఫోటోలను పోలీసు అధికారులతో కలిసి ప్రదర్శించారు. కాటారం, మహాముత్తారం, మల్హార్‌రావు, మహదేవపూర్, కాళేశ్వరం, పలిమెల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా మావోయిస్టు యాక్షన్ టీం సంచరించినట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచు తామని డిఎస్‌పి పేర్కొన్నారు. కాటారం, మహదేవపూర్ సిఐలు పొన్న మనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్ కుమార్, కాటారం, మహదేవపూర్ ఎస్ఐలు సిహెచ్ శ్రీనివాస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలి

## -వందకు పైగా అసెంబ్లీ సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు

కారేపల్లి, ప్రబాతవార్త, డిసెంబర్ 10

తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ది చెందడమే ప్రభుత్వ లక్ష్యమని వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. కారేపల్లి వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను 52 మంది లబ్దిదారులకు పంపిణీ చేసారు. తాహశీల్దార్ లక్ష్మీ ్ర అద్యక్షతన జరిగిన ఈ





కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ తెరాస ప్రభుత్వం దేశానికే మార్గదర్శిగా మారిందన్నారు. తెరాస పార్టీ బిఆర్ఎస్ గా జాతీయ పార్టీగా ఏర్పడి దేశ ప్రజలకు సేవచేసేందుకే జాతీయ రాజకీయాల్లో అడుగు పెట్టిన కెసిఆర్‌ను అందరూ ఆశీర్వదించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ వందకు పైగా అసెంబ్లీ సీట్లతో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందన్నారు. పేదవారికి కార్పోరేట్ స్థాయి వైద్యం చేయించుకున్నా రాష్ట్ర ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ పేరుతో ఆర్దిక సహాయం చేస్తూ ఆదుకుంటుందన్నారు అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతుందని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేవిధంగా ప్రతి వంద మందికి ఒక ఇంచార్జిని నియమించబోతున్నట్లు చెప్పారు. గత 8 ఏళ్లలో తెలంగాణాలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ది జరిగిందన్నారు. రైతుబంధు, రైతు భీమా, వంటి పథకాలను నిర్విరామంగా కొనసాగిస్తూ రైతులకు ప్రభుత్వం బాసటగా నిలుస్తుందన్నారు. ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలను నిరంతరంగా అమలుచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను 3వసారి ముఖ్యమంత్రిగా చేసి వెన్నుదన్ను ఉండాలన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కార్పోరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను ధారాదత్తం చేస్తుందన్నారు. మండలంలో కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్, సిఎం ఆర్ఎఫ్ ద్వారా సుమారు రూ., 15కోట్లపై పైగా లబ్దిదారులు, బాదితులకు అందజేసినట్లు చెప్పారు. సాగునీటి పథకాలకు ప్రాధాన్యతనిస్తూ లక్షలాది ఎకరాల పంటలకు నీళ్లందించిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. మండలంలో వివిద నిదుల ద్వారా సిసి రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సర్పంచ్‌లు ఆదెర్ల స్రవంతి, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు ధారావత్‌పాండ్యానాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, తెరాస మండల



అద్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న నాయకులు అడ్డగోడ అయిలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మీడియా కోఆర్డినేటర్ రాంకిషోర్‌నాయక్, తెరాస బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు ఎస్టీ సెల్ అధ్యక్షులు యర్రబెల్లి రఘు, పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, బాగ్యనగర్‌తండా సర్పంచ్ బానోతు బన్సీలాల్, ఎండి హనీఫ్, షేక్ మజీద్‌పాషా, షేక్ షఫీ, ఎంపిటిసి పెద్దబోయిన ఉమాశంకర్ పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో అయ్యప్పలకు ఇరుముళ్లు

కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 10

కారేపల్లిలోగల సాయిబాబా ఆలయంలో శనివారం అయ్యప్పస్వాముల ఇరుముళ్ల కార్యక్రమం వైభవంగా జరిగింది. అయ్యప్పదీక్షా పరులు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గురుస్వాములు ఇరుముళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ సంఖ్యలో బక్తులు అయ్యప్పలు హాజరయ్యారు. తెరాస పార్టీ నేతలు తోటకూరి రాంబాబు, అజ్మీర



వీరన్న, ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాసరావు, ఉమాశంకర్, రావూరి శ్రీనివాస రావు, వాంకుడోతు జగన్, దేగల ఉపేందర్,



వాంకుడోతు నరేష్, అయ్యప్పలు పాలిక శ్రీను, జిట్టబోయిన శ్రీనివాస్, ముక్కా వెంకటేశ్వర స్వామి ఇరుముళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయరంగం అభివృద్ధే కెసిఆర్ ధ్యేయం: మదన్‌లాల్



వైరా,డిశెంబర్10,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. శనివారం వైరా మండలం నారపనేనిపల్లి వద్ద రోడ్లపై పోసిన వరి ధాన్యాన్ని మదన్‌లాల్ పరిశీలించి ధాన్యం ఏ విధంగా పండింది, పంట తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధాన్యాన్ని పరిశీలించిన మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని కేంద్ర పతినత గింజను కొ న ు గో ల ు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సహకారం ఇ వ్వ క పో ం ఖ నా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం అన్నారు. రైతు సంక్షేమమే కెసిఆర్ ప్రభుత్వం కొనుగోలు చే య ం న వ ్ టి కీ ముఖ్యమంత్రి కెసిఆర్ కొనుగోలు కేంద్రాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పండిన



లక్ష్యమని, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం నిరంతరం ఉచిత కరెంటుతో పాటు వ్యవసాయ రంగంలో పంటలు సాగు చేసేందుకు పెట్టుబడి కోసం ఎకరానికి రూ.5వేలు అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, పలువురు రైతులు, నాయకులు




## ప్రమాదబీమా చెక్కులు అందించిన రేవంత్‌రెడ్డి



వైరా,డిశెంబర్ 10,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధి జన్మదినం పురస్కరించుకొని హైదరాబాద్ బోయినపల్లి గాంధి ఐడియాలజి సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ఇన్సూరెన్స్ విభాగం నుండి చనిపోయిన కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రూ.2లక్షల చెక్కులను టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో వైరా నియోజకవర్గ వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన కామ వెంకటి భార్య కామ లక్ష్మి, కొణిజర్ల మండలం అనంతారం గ్రామానికి చెందిన వంగల కిరణ్ తల్లి మాణిక్యాలు, రాజీవ్‌గాంధి ప్రమాదభీమా రూ.2లక్షల చెక్కును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి సంబాని చంద్రశేఖర్, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు రాందాస్‌నాయక్, వడ్డే నారాయణరావు, వైరా మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, జిల్లా నాయకులు యడ్లపల్లి వీరరయ్యచౌదరి, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, షేక్ సైదదా, కొణిజర్ల మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఇనుకొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు ఏర్పాటు చేయాలి



వైరా,డిశెంబర్10,ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన పట్టాలు సరఫరా చేసి కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం కిసాన్ కాంగ్రేస్ నాయకులు దాసరి దానియేలు,బృందంతో కలిసి బొంతు రాంబాబు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయకుండా ఉంటే వర్షాల వలన ధాన్యం తడుస్తుందన్నారు. ఒక పక్క తుఫాన్‌ల వలన నష్టం రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం లేద న్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా పట్టాలు ఏర్పాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సురేష్, తోట నాగేశ్వరరావు, మేడా శరబంధి, వెంకటయ్య, రామారావు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇఎస్ఐ హెల్త్‌కార్డు మంజూరు చేయాలి

నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇఎస్ఐ హెల్త్‌కార్డు మంజూరు చేయాలని రాష్ట్ర జర్నలిస్టుల సంఘం నాయకులు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పిఎల్.స్వామి, అలకా సైదిరెడ్డిలు డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు ఇఎస్ఐ హెల్త్ కార్డు వర్తింపు చేస్తామని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని రాహుల్ గాంధీ ఇటీవల పాదయాత్రలో చెప్పారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి ఇఎస్ఐ హెల్త్‌కార్డు మంజూరు చేయాలని కోరారు.

# ఆధ్యాంతం .. ఆహ్లాదం .. పర్ణశాల క్షేత్రదర్శనం

- సీతారాములు నడయాడిన ప్రదేశం పర్ణశాల
- భక్తులకు కళ్ళకు కట్టే చారిత్రక ఆనవాళ్ళు ఎన్నో..
- గౌతమీనదీ తీరంలో పంచవటి క్షేత్రం
- ఈ 23 నుండి ప్రారంభమవుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు









*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుసంధానికి 35 కిలో మీటర్ల దూరంలో పర్ణశాల పుణ్యక్షేత్రం ఉంది. దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఈ పర్ణశాల పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి నిత్యం అనేకమంది భక్తులు స్వామి వారి దర్శనానికి వచ్చి వెళ్తుంటారు. అటువంటి పుణ్యక్షేత్రం దర్శనం భక్తులకు ఆధ్యంతం .. ఆహ్లాదకరంగా ఉండి మరోసారి పుణ్యక్షేత్రం దర్శనానికి రావాలనే కోరిక భక్తుల్లో కలుగుతుంది. పురాణాల్లో చెప్పిన విధంగా శ్రీరామచంద్రుడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి 14 సంవత్సరాల అరణ్యవాస సమయంలో చివరి రెండు సంవత్సరాల 5 మాసాలు ఈ పర్ణశాల క్షేత్రం వద్ద గడిపినట్లు పురాణాలు చెపుతున్నాయి. శ్రీరామచంద్రుడు అగస్యముని ఆశ్రమానికి వెళ్ళి అరణ్యవాసంలోని చివరిమూడు సంవత్సరాలు గడుపుటకు సరైన ప్రదేశాన్ని ఎంపిక చేయాల్సిందిగా అభ్యర్థించాడు. అప్పుడు అగస్యముని రాముడితో గౌతమీనది దక్షిణవైపు ప్రవహిస్తున్న ఉన్న ప్రాంతం గౌతమీనది తీరాన ఐదు మర్రిచెట్టు వృక్షాలు కలిసి ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అరణ్యవాసాన్ని పూర్తి చేయాల్సిందిగా ఆదేశిస్తాడు. ముని ఆదేశంతో సీతారాముల వారు గౌతమీనది తీరంవైపు వెళ్తూ ఐదు మర్రిచెట్లు ప్రాంతమైన ప్రస్తుతం పర్ణశాలగా పిలువబడుతున్న దండకారణ్యంలో ఉండుటకు నిర్ణయించుకుని ఈ ప్రాంతంలోనే పంచవటి కుటీరాన్ని నిర్మించుకుని ఇక్కడ అరణ్యవాసం చేయుటకు ప్రదేశాన్ని ఎంపిక చేస్తున్నారు. పురాణాలలో చెప్పిన విధంగా సూర్పణక్క ముక్కు, చెవులను లక్ష్మణుడు కోయడం, రావణాసురుడు మారు వేషంలో వచ్చి సీతాపహరణ జరగడం తదితర పురాణ ఘట్టాలు ఈ ప్రాంతంలో జరిగినట్లు పురాణగాథలు చెపుతున్నాయి. పురాణాలలో చెప్పిన విధంగా అనేక ఆనవాళ్ళు పర్ణశాలలో ఉండడం, ఆ ఆనవాళ్ళను భక్తులు కల్లారా చూడడం, భక్తులు భక్తితో పులకరించడం, గౌతమీ నదీ తీరాన ఆహ్లాదకరమైన చారిత్రాక ఆనవాళ్ళను చూసి తరిస్తుంటారు. పర్ణశాల దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరంలోని ఆనాటి పురాణ ఘట్టాలు కళ్ళకు కట్టేలా విగ్రహాల రూపంలో భక్తులకు దర్శనమిస్తుంటాయి.

**-సీతమ్మనారచీరల ప్రదేశం పురాణగాథలకు నిదర్శనం**

పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి సమీపంలోని సీతవాగు ఉంది. సీతమ్మవారు ప్రత్యేకంగా స్నానమాచరించుటకు ప్రదేశం కావాలని శ్రీరాములవారిని కోరగా తమ్ముడు లక్ష్మణుడిని ఏర్పాట్ల గురించి ఆదేశించగా లక్ష్మణస్వామి ఒక బాణాన్ని గుట్టపై సందిస్తాడు. ఆ గుట్టలో పద్ద రంధ్రం నుండి జలపాతం తయారై ప్రవహిస్తూ గోదావరిలోకి వెళ్తుంది. ఆ ప్రదేశాన్నే సీతవాగుగా నామకరణం చేశారు. ఆ సీతవాగులో సీతమ్మవారు ప్రత్యేక స్నానమాచరించి నారచీరలను ఆరబెట్టుకుంటూ వామనగుంటలు ఏర్పాటు చేసి సీతారామచంద్రస్వామి వారి వామనగుంటల్లో ఆటలు ఆడుకునే వారని చరిత్రలు చెపుతున్నాయి. అలాగే సీతవాగులోని నేటికి పసుపు, కుంకుమ రాళ్ళు భక్తులకు దర్శనమిస్తుంటాయి. పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఆ సీతవాగు ప్రదేశాన్ని సీతమ్మవారు నారచీరలు ఆరబెట్టుకున్న రాతిపై ఉన్న అచ్చులను చూసి భక్తితో పరవశించిపోతుంటారు. రాముడు, ఆజానబాహుడు అని పురాణాలు చెప్పే విధంగా ఈ సీతవాగు ప్రదేశంలోని రాములవారు కూర్చునే పెద్ద రాతి సింహాసనం నేటికి భక్తులకు దర్శనమిస్తుంటాయి. సీతమ్మవారి పాదాలు, రాముల వారి పాదాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. సీతవాగు పక్కనే సూర్పణక్క ముక్కు, చెవులు కోసిన ప్రదేశం ఉన్నట్లుగా పురాణాలు చెప్పుతున్నాయి. సీతారామభక్తులకు పురాణాల్లో చెప్పిన విధంగా అనేక చారిత్రక ఆనవాళ్ళు పర్ణశాలలో దర్శనమివ్వడం భక్తులకు ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని కలిగిస్తుంది.

**-భద్రాచలం క్షేత్రం వలె పర్ణశాలలో రాములవారి కళ్యాణం, ముక్కోటి ఉత్సవాలు**

భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున కళ్యాణం, వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఎలా నిర్వహిస్తారో పర్ణశాలలో కూడా అంతే ప్రాముఖ్యతను ఇచ్చి క్షేత్రంలో శ్రీరామనవమి రోజున స్వామి వారి కళ్యాణం వైకుంఠ ఏకాదశి రోజున ముక్కోటి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 23వ తేదీ నుండి ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు పర్ణశాలలో ప్రారంభమవుతున్నాయి. జనవరి 01వ తేదీ సాయంత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సమీప గోదావరి నదిలో హంసవాహనంపై కూర్చోబెట్టి తెప్పోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. 02వ తేదీ ఉదయం శ్రీస్వామి వారి ఉత్తరద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లను ఆలయ అదికారులు చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భద్రాచలం దేవాలయ అదికారులు, పర్ణశాల గ్రామపంచాయతీ అధికారులు, మండల అధికారులు అన్ని ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు.



## ఘనంగా ఎంపీపీ బెల్లం ఉమా జన్మదిన వేడుకలు

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్*

ఖమ్మం రూరల్ మండల ఎంపీపీ బెల్లం ఉమా వేణుగోపాల్ జన్మదిన వేడుకలను శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామాల్లో ప్రజలంతా ఓ చోటుకు చేరుకుని కేక్ కట్ చేసి ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరంలోని ఎంపీపీ ఇంటికి చేరకుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ.. ఎంపీపీ చేస్తున్న ప్రజా సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముత్యం కృష్ణారావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణోత్ మోహన్, తీర్థాల సర్పంచ్ తేజావత్ బాలు నాయక్, మానుకొండ శ్రీను, ఉదయ్, రవి, మంకెన నాగేశ్వరరావు, చుంచు జానకీ రాములు, అక్కెనపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లలో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555